తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
సోమవారం
22 జూలై 2024
పేజీలు : 08

# లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలి

- వరద ప్రవాహాన్ని ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షించాలి..
- వర్షంలో మోరంచవాగు, గణపసముద్రం చెరువును పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ..



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి):** లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. ఆదివారం భారీ వర్షంలో జిల్లా కలెక్టర్ భూపాలపల్లి, గణపురం మండలాలలో పర్యటించి అధికారులను అప్రమత్తం చేశారు. భూపాలపల్లి మండలం మోరంచపల్లి వద్ద మోరంచ వాగు ఉధృతిని పరిశీలించి, గణపురం మండలంలోని గణపసముద్రం నీటి మట్టం, మత్తడి, చెరువు కట్టను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా జిల్లాలో విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మోరంచవాగు ఉధృతంగా ప్రవహిస్తుందని, లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులను ఆదేశించారు. అవసరమైతే తప్ప ప్రజలు ఇండ్ల నుండి బయటకి రావొద్దని సూచించారు. పశువులను మేతకు బయట వదలకూడదని తెలిపారు. వరద ఉధృతి ఉన్నందున జాలర్లు చేపల వేటకు వెళ్ళొద్దని తెలిపారు. గత సంవత్సరం జూలై నెలలో మోరంచపల్లి గ్రామంలో వరదలు సంభవించి పెద్ద ఎత్తున ఆస్తి నష్టం, ప్రాణనష్టం జరిగిందని, అలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. వరద ఉధృతిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలని, ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా కాపాడుకోవాల్సిన భాద్యత మనపై ఉందని స్పష్టం చేశారు. మోరంచవాగు మొదటి ప్రమాద హెచ్చరిక మిగతా 2లో..

# నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు



**ములుగు బ్యూరో, జూలై21(జనంసాక్షి):** జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు నేపథ్యంలో ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్. ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.భారీ వర్షాల నేపథ్యంలో జిల్లాలో ఉన్నత స్థాయి అధికారులు, జిల్లా అధికారులు సహాయక చర్యలలో ఉన్నందున ప్రజావాణి కార్యక్రమం రద్దు చేస్తున్నామని కలెక్టర్ అన్నారు.ప్రజావాణి కార్యక్రమం అతి భారీ వర్షాలు ముగిసే వరకు నిర్వహించబడదని, ప్రజలు దీన్ని గమనించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.


# తడిసి ముద్దయిన బయ్యారం



**బయ్యారం,జూలై21(జనంసాక్షి):** ఏకదాటిగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు బయ్యారం తడిసి ముద్దయింది. దంచికొడుతున్న వానలతో రోడ్లన్నీ జలమయ్యాయి.భారీ వర్షాలతో మండలంలోని కుంటలు, చెరువులు మత్తడి దుంకుతున్నాయి. బయ్యారం పెద్ద చెరువులోకి వరద నీరు భారీగా చేరుకోవడంతో ఉధృత రూపం దాల్చగా అలిగేరు, పాకాలేరు ప్రమాద స్థాయిలో వరద నీటితో ప్రవహిస్తున్నాయి.నాలుగు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తుండడంతో మండలంలోని ఏజెన్సీ గ్రామాల ప్రజలు మిగతా 2లో..

# మునిగిన జాతీయ రహదారి

- రాకపోకలు బంద్




**వాజేడు, జులై 21 (జనం సాక్షి) :** రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరి ఉధృతంగా పెరిగి ఉగ్రరూపం దాల్చింది. గోదావరి భారీగా పెరుగుతూ ములుగు జిల్లాలోని వాజేడు మండలం పేరూరు వద్ద 15. 680 మీటర్లకు చేరడంతో తెలంగాణ చతిస్గడ్ రాష్ట్రాల మధ్య సరిహద్దులోని టేకులగూడెం వద్ద 163 జాతీయ రహదారి నీట మునిగింది. దీనితో అంతా రాష్ట్ర రాకపోకలు స్తంభించాయి. ప్రమాద భరితంగా ఉన్నందున తెలంగాణ త్తీస్గఢ్ రాష్ట్రాల మధ్య రోడ్డు రవాణాను నిలిపివేశారు. అటువైపు ఎవరు కూడా వంతెన దాటే ప్రయత్నం చేయకూడదని పేరూరు ఎస్పై గుర్రం కృష్ణ ప్రసాద్ హెచ్చరికలు జారీ చేస్తూ భార్గెట్లను ఏర్పాటు చేశారు. పోలీస్ చెప్పే సూచనలు తప్పకుండ పాటించాలని కోరారు.

# కాలుష్య నివారణకు ఎలక్ట్రిక్ వాహనాలను వాడాలి

- కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి




**పాలకుర్తి, జూలై 21 (జనం సాక్షి).** కాలుష్య రహిత సమాజాన్ని నిర్మించేందుకు కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరూ ఎలక్ట్రిక్ వాహనాలను వాడాలని పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి ప్రజలకు సూచించారు. ఆదివారం మండల కేంద్రంలోని తిరుమలగిరి రోడ్డు మార్గంలో డి ఎం ఎస్ ఎలక్ట్రిక్ ద్విచక్ర స్కూటీ వాహనాల షోరూంను ఝాన్సీ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణాల నుండి పల్లెల వరకు ప్రజలు పెట్రోల్, డీజిల్ వాహనాలతో ప్రజలు ఆర్థికంగా నష్టపోతున్నారని తెలిపారు. పెట్రోల్, డీజిల్ లను తగ్గించేందుకు వృధా ఖర్చును ఆదా చేసేందుకు మార్కెట్లోకి ఎలక్ట్రిక్ వాహనాలు దూసుకు వస్తున్నాయని తెలిపారు. రాబోవు రోజులు ఎలక్ట్రిక్ మయమవుతాయని అన్నారు. ప్రతి ఒక్కరూ ఎలక్ట్రిక్ వాహనాలను వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడిఎంఎస్ ఆడి కార్ అచీవర్ రచ్చ శ్రీనివాసరావు, మిగతా 2లో..

# అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దు

- గత సంవత్సరం లో జరిగిన పొరపాట్లు ఇప్పుడు మనం చెయ్యద్దు
- భారీ వర్షాల దృశ్య జిల్లా కలెక్టర్ కార్యాలయం లో జిల్లా అధికారులతో రివ్యూ నిర్వహించిన రాష్ట్ర మంత్రివర్యులు సీతక్క



**ములుగు బ్యూరో,జూలై21(జనంసాక్షి):** ములుగు జిల్లాలో గత మూడు రోజులుగా నిరంతరాయంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉంటూ, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని మంత్రి వర్యులు సీతక్క జిల్లా అధికార యంత్రాంగానికి సూచించారు. ఆదివారం ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయం లో జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ అడిషనల్ కలెక్టర్,మండల ప్రత్యేక అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు,జిల్లా అధికారులు, తహసీల్దార్లు,ఎంపిడిఓ, ఎంపివోలతో భారీవర్షాల దృశ్య సమీక్ష నిర్వహించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ సీతక్క ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ అప్రమత్తంగా ఉండాలని, గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని, అవసరమైతే లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలను ముందస్తుగా తరలించాలని మంత్రి సీతక్క గారు అధికారులకు సూచించారు.వరదల నేపథ్యంలో పునరావాస కేంద్రం అన్ని ఏర్పాటు చేసి, ప్రజలను తరలించేలా పూర్తి సన్నదతో ఉండాలని అధికారులకు సూచించారు.గోదావరికి ఎగువనున్న నుండి వచ్చే వరదకు వాగులు వంకలన్నీ ఉధృతంగా ప్రవహించనున్న నేపథ్యంలో తహశీల్దార్ లు, ఎంపిడివో లు తమ మండల పరిధిలోని రోడ్లు,గ్రామాలు జలమయమయ్యే ప్రాంతాలలో ప్రజలకు అందుబాటులో వుంటూ, ఎటువంటి ఆటంకాలు కలగకుండా తక్షణమే పర్యవేక్షించి ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అలాగే ఉధృతంగా ప్రవహించే వాగుల వద్ద సంకేత బోర్డ్ లు పెట్టాలన్నారు.అధికారులు 24 గంటలు అందుబాటులో ఉండి సేవలు అందించాలని కోరారు.జిల్లాలో ఎక్కడైనా వరద ఉధృతో రోడ్లు తెగిపోయిన, ఉధృతంగా ప్రవహించేనా అక్కడికి ఆ గ్రామ ప్రజలు వెళ్లవద్దని,రెండు దిక్కులా బారికేడ్లు, ప్లాస్టిక్ కోన్స్, త్రెడ్ మరే ఇతర పరికరాలు ఏర్పాటు చేసి ప్రమాదాల భారీన పడకుండా చూడాలన్నారు.వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యే ఆవకాశం ఉంటుదని కాబట్టి రోడ్డు రవాణా, విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడి ప్రజలు ఇబ్బందులు పడకుండా రెవెన్యూ అధికారులు విధ్యుత్, ఆర్ అండ్ బీ శాఖ అధికారుల సమన్వయంతో ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు.జిల్లాలోని చెరువులు, కుంటలు, మిగతా 2లో..

# అధికారులు, ప్రజాప్రతినిధులు అప్రమత్తంగా ఉండాలి

- **జిల్లా అధికారులతో కలిసి మొరంచపల్లి వాగు ఉధృతి పరిశీలించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు..**

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి):** భూపాలపల్లి నియోజకవర్గంలో గత నాలుగైదు రోజుల నుండి ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో పొంగి ప్రవహిస్తున్న వాగులపై ఎప్పటికప్పుడు అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు అప్రమత్తంగా ఉండాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సూచించారు. ఆదివారం సాయంత్రం జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డీవో మంగీలాల్, ఇరిగేషన్ ఈఈ వెంకటేశ్వర్లు, ఇరిగేషన్ డిఈ ప్రసాద్, భూపాలపల్లి ఎమ్మార్వో, ఎంపీడీవో శ్రీనివాసులు, యం.డి ఇక్బాల్, భూపాలపల్లి ఎస్సై ప్రసాద్, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నేతలతో కలిసి మొరంచపల్లి వాగు ఉధృతి, ఈ ప్రాంత పరిసరాలను పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో భారీ వర్షాల కారణంగా వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయని అన్నారు. వరద ఉధృతి గల



వాగుల పరివాహక ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, ఎవరికీ ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రత్యేకంగా వాగులపై రోడ్లు, కల్వర్టులు, బ్రిడ్జిల వద్ద అప్రమత్తంగా ఉండాలని, ప్రజలను అన్ని విధాలుగా అప్రమత్తం చేయాలన్నారు. అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకి వెళ్లోద్దని విజప్తి చేశారు. గతేడాది ఇదే నెలలో మోరంచపల్లి గ్రామంలో వరదలు సంభవించి పెద్ద ఎత్తున ఆస్తి నష్టం, ప్రాణనష్టం జరిగిందని, అలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. గణపసముద్రం చెరువు నీటిమట్టం రోజు రోజుకు పెరుగుతూ ఉందని నీటిమట్టం పెరిగితే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులు అప్రమత్తతో ఉండాలని ఆదేశించారు. గణపసముద్రం చెరువు ద్వారా సాగవుతున్న ఆయకట్టు రైతులను అప్రమత్తం చేయాలని సూచించారు.

మొరంచవాగు వరద ఉధృతి ప్రతీ గంటకు గంటకు పెరుగుతుందని, స్థానిక పంచాయతీ కార్యదర్శి, ఇరిగేషన్ అధికారులు మరింత అలర్ట్ గా ఉండాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు సూచనలు చేశారు. మొరంచవాగు మూడవ ప్రమాద హెచ్చరికకు చేరుకునే సమయానికి గ్రామంలోని ప్రజలందరినీ పునరావాస కేంద్రాలకు తరలించాలని సూచించారు. గ్రామంలో గతంలో వచ్చిన వరదలతో చాలా ఆస్తి, ప్రాణనష్టం సంభవించిందని అలాంటి ఘటనలు తిరిగి పునరావృతం కాకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- **ఎస్ఐ రవి కుమార్**



**రేగొండ,జూలై21(జనం సాక్షి):** ఉమ్మడి రేగొండ మండలంలో వర్షాలు విపరీతంగా కురుస్తుండడంతో వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయని కావున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రేగొండ ఎస్ఐ ఎన్ రవి కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో హెచ్చరిక జారీ చేశారు. ఎవరికి ఎటువంటి ప్రమాదం జరిగిన ప్రమాదాన్ని గుర్తించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, ఈ వర్షాకాలంలో ప్రజలు అవసరం ఉంటేనే బయటకు రావాలని, అనవసరంగా వచ్చి ప్రమాదాల బారిన పడవద్దని కోరారు. వరదల వల్ల ఏలాంటి సహాయం కోసమైన కింది నంబర్లకు భూపాలపల్లి ఫ్లడ్స్ కంట్రోల్ రూమ్ 9030632608, టోల్ ఫ్రీ నెంబర్ 18004251123, రేగొండ ఎస్సై 8712658123 ఫోన్ చేయగలరని కోరారు.

## అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దు

ప్రోజెక్ట్ లలోని నీటి మట్టాలను ఎప్పటి కప్పుడు గమనిస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలని మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు.అలాగే గ్రామాల్లో పంచాయితీ సెక్రటరీ లు సైతం తమ పరిధిలోని చెరువుల నీటి మట్టాలను గమనిస్తూ. ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు.ప్రజల అత్యవసరం అయితే తప్ప బయటకు వెళ్లొద్దని సూచించారు. గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు తక్షణమే పారిశుద్ధ్య కార్యక్రమాలను ప్రారంభించి క్లోరినేషన్ చర్యలు చేపట్టాలన్నారు.డీపీఓ పారిశుద్ధ్య కార్యక్రమాలను పర్యవేక్షించి అప్‌డేట్ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ,అడిషనల్ కలెక్టర్ తో పాటు మండల స్పెషల్ అధికారులు తో వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీని కలిసిన మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రవీందర్ రెడ్డి



**బచ్చన్నపేట జూలై 21 ( జనం సాక్షి) :** పట్టభద్రుల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆదివారం కొమురవెల్లి మల్లన్న దేవస్థానానికి విచ్చేసి దర్శనం చేసుకోగా ఆయనను మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి, నియోజక వర్గ కిసాన్ కో ఆర్డినేటర్ జంగిటి నరేష్ కలిసారు.

# లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలి

దాటి ప్రవహిస్తుందని వరద ప్రభావం ఇలాగే కొనసాగితే లోతట్టు ప్రాంతాలు ముంపుకు గురయ్యే అవకాశం ఉందని, ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. గణపసముద్రం చెరువు నీటిమట్టం రోజు రోజుకు పెరుగుతూ ఉందని నీటిమట్టం పెరిగితే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులు అప్రమత్తతో ఉండాలని ఆదేశించారు. గణపసముద్రం చెరువు ద్వారా సాగవుతున్న ఆయకట్టు రైతులను అప్రమత్తం చేయాలని సూచించారు. ఏదైనా సమస్య ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

**అధికారులు అప్రమత్తంగా ఉండాలి: కలెక్టర్..**

జిల్లాలో గత వారం రోజులుగా నిరంతరాయంగా వర్షాలు కురుస్తున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని పలు సూచనలు చేశారు. గ్రామాలు, మున్సిపాలిటీలో పంచాయతీ కార్యదర్శులు, మున్సిపల్ అధికారులు తక్షణమే పారిశుద్ధ్య కార్యక్రమాలను ప్రారంభించి క్లోరినేషన్ చర్యలు చేపట్టాలన్నారు. డిపిఓ, ఎంపిడీవోలు, ఎంపీవోలు, మున్సిపల్ కమిషనర్ పారిశుద్ధ్య కార్యక్రమాలను పర్యవేక్షించి అప్‌డేట్ చేయాలని ఆదేశించారు. తహశీల్దార్లు, గ్రామ పంచాయతి ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓలు, ఎంపీఓలు చెరువులు పరిశీలించాలని సూచించారు. ఆయన వెంట ఇరిగేషన్ ఈఈ వెంకటేశ్వర్లు, డి.ఈ ప్రసాద్, తహసీల్దార్లు శ్రీనివాస్, మురళీధర్ రావు, ఎంపిడిఓ భాస్కర్ పాల్గొన్నారు.

## కాలుష్య నివారణకు ఎలక్ట్రిక్ వాహనాలను వాడాలి

తిరుపతి రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షులు గిరగని కుమారస్వామి గౌడ్, మాజీ సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, సేవాదళ్ రాష్ట్ర ఆర్గనైజర్ గుగ్గిళ్ళ ఆదినారాయణ, పార్టీ ముఖ్యనాయకులు, గుగులోతు కిషన్ నాయక్, కళ్లెం పరుశరాములు, తాడెం రవి, సోమ అశోక్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## తడిసి ముద్దయిన బయ్యారం

ఇళ్ళకే పరిమితమయ్యారు.మరోవైపు వర్షం కారణంగా కమ్యూనికేషన్ వ్యవస్థ కు కూడా అంతరాయం ఏర్పడింది.మండలంలోని చింథోని గుంపు, మిర్యాలపెంట ఏడుబావుల జలపాతం, పాండవుల జలపాతం పర్యాటకుల తాకిడితో సందడిగా మారింది. చుట్టూ పచ్చని అడవులు, కొండలతో వర్షపు జల్లు చూపారులను ఆకట్టుకుంటుంది.జలపాతాలను వీక్షించడానికి వచ్చే పర్యాటకులు అప్రమత్తం గా ఉండాలని, నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్న చెరువులు, జలపాతాల వద్ద ప్రమాద భరిత విన్యాసాలు గానీ, సెల్ఫీలకోసం ప్రయత్నాలు



చేయకూడదని పోలీసులు సూచనలు చేశారు.మరో రెండు రోజులు రాష్ట్రానికి వర్ష సూచన ఉండడంతో అప్రమత్తంగా ఉండాలని జిల్లా అధికారులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- **సిఐ సైదారావు**



**ఖానాపూర్ జూలై 21 (జనంసాక్షి) :** భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సిఐ సైదారావు అన్నారు. ఆదివారం ఆయన తాత్కాలిక రోడ్లు తెగిపోయిన ప్రాంతాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలకు పలు సూచనలు చేశారు. తీవ్రమైన వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో నది పరివాహక ప్రాంతాలకు గొర్ల కాపరులు, పశువుల కాపరులు వెళ్లకూడదని సూచించారు. అలాగే విద్యుత్ స్తంభాలకు దూరంగా నడవాలని పాదచారులకు సూచించారు. వాహన చోదకులు సైతం నీరు నిల్వ ఉన్నచోట వాహనాలను నడిపే క్రమంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. వాగులు, వంకలు పొర్లుతున్న సమయంలో వాహనాల ను దాటించేందుకు కాని కాలినడకన కానీ వెళ్ళేందుకు సాహసించకూడదని ఈ సందర్భంగా చెప్పారు. సిఐ వెంట ఎస్సై జి.లింబాద్రి, సిబ్బంది ఉన్నారు.

### గురు పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు

**ఖానాపూర్ రూరల్ 21 జులై (జనం సాక్షి):** గురు పౌర్ణమి సందర్భంగా ఖానాపూర్ పట్టణంలోని సాయిబాబా ఆలయాన్ని భూక్యా జాన్సన్ నాయక్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి సాయిబాబా పల్లకి సేవలో పాల్గొన్నారు .అనంతరం ఆలయ కమిటీ సభ్యులు వేద పండితుల ఆధ్వర్యంలో భూక్యా జాన్సన్ నాయక్ ను శాలువాతో సత్కరించి ఆశీర్వదించారు.

## వరదకు కొట్టుకుపోయిన రోడ్డును పరిశీలించిన ఎమ్మెల్యే



**ఖానాపూర్ రూరల్ 21 జులై (జనం సాక్షి):** ఖానాపూర్ పట్టణం మరియు దిల్వార్పూర్ ,రెంకొని వాగు రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా వరదకు తాత్కాలికంగా వేసిన మట్టి రోడ్డు కొట్టుకుపోగా ఆదివారం రోజు కొట్టుకుపోయిన రోడ్డును ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖానాపూర్ పట్టణ శివారులో ఉన్నటువంటి రెంకోని ,దీలవార్పూర్ వాగుల వద్ద నూతనంగా జరుగుతున్న వంతెన నిర్మాణ పనులను త్వరలో పూర్తి చేస్తామని ప్రజలు ,వాహనదారులు సహకరించాలని తాత్కాలికంగా వాహనాలు నడవడానికి వేసినటువంటి మట్టి రోడ్డు వరదకు కొట్టుకుపోయిందని కొట్టుకుపోయిన రోడ్డును వేయాలని నూతనంగా నిర్మిస్తున్నటువంటి వంతెన పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులతో ఫోన్లో మాట్లాడారు. వంతెన పనులు పూర్తయితే ఏ సమస్య ఉండదని అన్నారు .వారి వెంట ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం ,వైస్ చైర్మన్ కావలి సంతోష్ , మండల అధ్యక్షులు దొనికేని దయానంద్, పట్టణ అధ్యక్షులు నిమ్మల రమేష్, కౌన్సిలర్స్ నాయకులు పరిమి సురేష్, షబ్బీర్ పాషా,పట్టణ, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**అత్యవసరమైతే తప్ప బయటికి వెళ్లొద్దు...**

**జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్.**



**ములుగు ప్రతినిధి, జులై 21(జనంసాక్షి) :** జిల్లాలో గత మూడు రోజులుగా నిరంతరాయంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉంటూ, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్, అధికారులను ఆదేశించారు. ఆదివారం జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్, మండల ప్రత్యేక అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎం పి డి ఓ, ఎంపి ఓ లతో గూగుల్ మిట్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా భారీవర్షాల పై తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ అప్రమత్తంగా ఉండాలని, గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని, అవసరమైతే లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలను ముందస్తుగా తరలించాలని కలెక్టర్ సూచించారు. వరదల నేపథ్యంలో పునరావాస కేంద్రం అన్ని ఏర్పాటు చేసి, ప్రజలను తరలించేలా పూర్తి సన్నదతో ఉండాలని కలెక్టర్ అధికారులను సూచించారు. గోదావరికి ఎగువ నుండి వచ్చే వరదకు వాగులు వంకలన్నీ ఉధృతంగా ప్రవహించనున్న నేపథ్యంలో తహశీల్దార్ లు, ఎంపిడివో లు తమ మండల పరిధిలోని రోడ్లు, గ్రామాలు జలమయమయ్యే ప్రాంతాలలో ప్రజలకు అందుబాటులో వుంటూ, ఎటువంటి ఆటంకాలు కలగకుండా తక్షణమే పర్యవేక్షించి ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అలాగే ఉధృతంగా ప్రవహించే వాగుల వద్ద సంకేత బోర్డ్ లు పెట్టాలన్నారు. అధికారులు 24 గంటలు అందుబాటులో ఉండి సేవలు అందించాలని కోరారు. జిల్లాలో ఎక్కడైనా వరద ఉధృతో రోడ్లు తెగిపోయిన, ఉధృతంగా ప్రవహించేనా అక్కడికి ఆ గ్రామ ప్రజలు వెళ్లవద్దని, రెండు దిక్కులా బారికేడ్లు, ప్లాస్టిక్ కోన్స్, త్రెడ్ ఇతర పరికరాలు ఏర్పాటు చేసి ప్రమాదాల భారీన పడకుండా చూడాలన్నారు. వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యే అవకాశం ఉంటుదని కాబట్టి రోడ్డు రవాణా, విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడి ప్రజలు ఇబ్బందులు పడకుండా రెవెన్యూ అధికారులు విధ్యుత్, ఆర్ అండ్ బీ శాఖ అధికారుల సమన్వయంతో ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. జిల్లాలోని చెరువులు, కుంటలు, ప్రాజెక్ట్ లలోని నీటి మట్టాలను ఎప్పటి కప్పుడు గమనిస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అలాగే గ్రామాల్లో పంచాయితీ సెక్రటరీ లు సైతం తమ పరిధిలోని చెరువుల నీటి మట్టాలను గమనిస్తూ, ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. జిల్లా వైద్యాధికారి, సిబ్బంది, ఇతర ప్రోగ్రామ్ వైద్యులు గ్రామాలను సందర్శించి గ్రామ స్థాయిలో పారిశుధ్య కార్యకలాపాలను పరిశీలించి, గర్భిణీలను గుర్తించి వైద్య సేవలకు ఆసుపత్రులకు తరలించాలి, జ్వరాలు మరియు డెంగ్యూ కేసులను గుర్తించి వైద్య సేవలు అందించాలి. వర్షాలు మరియు పారిశుధ్యం, ఆరోగ్య సమస్యల పరంగా రానున్న 3 రోజులు మరింత క్లిష్టమైనవి. అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని, ముంపు సమస్యలపై శ్రద్ధ వహించాలని, ఏదైనా అత్యవసర పరిస్థితులను తన దృష్టికి తేవాలని ఆదేశించారు.

# మున్సిపాలిటీ ఎలక్షన్లో గెలిపే లక్ష్యంగా అందరూ పని చేయాలి





**భైంసా జూలై 21 (జనంసాక్షి) :** నిర్మల్ జిల్లా, ఆదివారం రోజు బైంసా పట్టణంలోని పార్టీ కార్యాలయంలో పట్టణ కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగినది దీని ముఖ్య ఉద్దేశం ఏమిటంటే రానున్న రోజులలో భైంసా పట్టణంలో జరిగే పురపాలక సంఘం (కౌన్సిలర్ ఎలక్షన్లలో) బైంసా పట్టణంలో నీ మున్సిపాలిటీని గెలుపే లక్ష్యంగ చేసుకొని బిజెపి తరపున 14 కౌన్సిలర్ సీట్లు మున్సిపాలిటీ చైర్మన్ సీటు కైవసం చేసుకోవాలని ప్రతి ఒక్క కార్యకర్త ఆ గెలుపు కోసం తన శాయశక్తుల సైనికుడిలా కష్టపడాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నారాయణ రెడ్డి అసెంబ్లీ కన్వీనర్ తాడేవర్ సాయినాథ్ టౌన్ అధ్యక్షులు యానపోతుల మల్లేష్ కౌన్సిలర్లు గౌతం పిన్లే, రావుల పోశెట్టి, సాహెబ్ రావు, పట్టణ ఉపాధ్యక్షులు నందు భయ్యా పట్టణ ప్రధాన కార్యదర్శి భూ కిరణ్ కార్యదర్శి గోపాల్ సూత్రావే అందేలవారి దశరథ్, మాణిక్ దగడే తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి

● జిసిడిఓ శైలజ



**చిట్యాల జులై 21 (జనంసాక్షి) :** విద్యార్థినుల ఆహార విషయంలో ఎటువంటి అశ్రద్ధ చేయకుండా నాణ్యమైన ఆహారాన్ని అందించాలని జిల్లా సెక్టోరియల్ అధికారి శైలజ అన్నారు .ఆదివారం మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను ఆమె ఆకస్మికంగా సందర్శించారు. వంట గదులను ,సరుకులను, పాత్రలను, పలు ఫైళ్లను పరిశీలించి విద్యార్థినులతో భోజనం చేశారు. విద్యార్థినుల ఆరోగ్యపై జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు వారి వెంట జిల్లా టెక్నికల్ పర్సన్ మహేందర్ రెడ్డి, పాఠశాల స్పెషల్ ఆఫీసర్ సుమలత తదితరులు పాల్గొన్నారు.

# లోతట్టు ప్రదేశాలను పరిశీలించిన ఎంపీడీవో వేణుమాధవ్



**పెద్దవంగర జూలై 21 (జనం సాక్షి) :** లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన ఎంపీడీవో వేణుమాధవ్, ఆదివారం గత రెండు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాల వల్ల తోటట్టు ప్రాంతాలను మండలంలోని గంట్ల కుంట, రంగాపురం, రాజ్మాని సింగ్ తండా, అవుతాపురం గ్రామంలోని రహదారులను ఎంపిడిఓ వేణు మాధవ్, పరిశీలించారు. గ్రామ పంచాయతీని పరిశుద్ధము పనితీరును అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని వర్షాకాలం ని దృష్టిలో ఉంచుకొని తగు జాగ్రత్తలు పాటించి ప్రతిరోజు పారిశుధ్య పనులు చేయాలని ఎంపీడీవో అన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అశోక్, మురళి, ఉప్పలయ్య,గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటిన నాసిరెడ్డి



**మంగపేట జూలై 21(జనంసాక్షి) :** జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి ఆదివారం తన పుట్టినరోజు వేడుకను తన స్వగ్రామం అకినపల్లి మల్లారం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఆ వేడుకలో కేక్ కట్ చేసి మిఠాయి లు పంచారు. అనంతరం తన స్వగ్రామంలో మొక్కలు నాటి తనకు మొక్కలపై ఉన్న ప్రేమను చాటారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా మహిళా మండలి వృద్ధాశ్రమం చైర్మన్ కొమరగిరి సామ్రాజ్యం, వికాస్ ఆగ్రి ఫౌండేషన్ సిబ్బంది నరేష్, ప్రసాద్, తిరుపతి రావు,ధరణి,శేషు తదితరులు పాల్గొన్నారు.

# గురు పౌర్ణమి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రేవూరి



**వరంగల్ ప్రతినిధి, జులై 21 (జనం సాక్షి) :** గురు పౌర్ణమి పండుగ సందర్భంగా వరంగల్ జిల్లా దుగ్గొండి మండల కేంద్రంలో నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమం లో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పాల్గొని వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం మండల కేంద్రంలో మాజీ సర్పంచ్ పాండవుల రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన గురు పౌర్ణమి వేడుకలు సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సునంద దంపతులు పాల్గొని సుదర్శన యాగం, లక్ష్మీ నరసింహ స్వామి ,పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ దుగ్గొండి మండల ప్రజలు సుఖశాంతులతో ఉండి ఈ ప్రాంతంలో పంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షించారు. ఈ సీజన్ లో కురుస్తున్న వర్షాలు రైతులందరికి ఉపయోగపడాలన్నారు. ఈ వేడుకల్లో రేవూరి వెంకట నారాయణరెడ్డి, హారిక, మాజీ సర్పంచ్ పాండవుల రమేష్ సొసైటీ డైరెక్టర్ పెంచాలా శ్రీనివాస్ సతీష్ నల్లబెల్లి సుదర్శన్ కోలగాని రవి,పాల్గొన్నారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**తాసిల్దార్ ఖాజా మొహియుద్దీన్**



**చిట్యాల జులై 21 (జనంసాక్షి) :** కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మార్వో ఖాజా మొహియుద్దిన్, జడ్పీ సీఈవో విజయలక్ష్మి, ఎంపీడీవో జయశ్రీ అన్నారు. ఈ సందర్భంగా మండలంలోని నవాబుపేట, ఏలేటి రామయ్య పల్లి, మండల కేంద్రంలోని పలు చెరువులను ఎమ్మార్వో, మండల స్పెషల్ ఆఫీసర్, ఎంపీడీవో, ఇరిగేషన్ అధికారులు పరిశీలించారు .మండల కేంద్రంలోని సైడ్ డ్రైనేజీలో ని చెత్త చెదారాన్ని పారిశుద్ధ కార్మికులతో తొలగించారు. కురుస్తున్న వర్షాలు నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు పలు సలహాలు సూచనలు చేశారు. వారి వెంట ఎంపీ ఓ రామకృష్ణ ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ



**బయ్యారం, జూలై 21(జనంసాక్షి):** మహబూబాబాద్ జిల్లాలో పలువురు ఎస్సై ల బదిలీలు జరగ్గా బయ్యారం పోలీస్ స్టేషన్ లో స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న ఎస్సై ఉపేందర్ పెద్ద వంగర పోలీస్ స్టేషన్ కు బదిలీ కాగా డోర్నకల్ ఎస్సై గా విధులు నిర్వహిస్తున్న కొగిల తిరుపతి బయ్యారం స్టేషన్ లో ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్సై తిరుపతి మాట్లాడుతూ... శాంతిభద్రతల విషయంలో పోలీసులు ఎల్లప్పుడూ ముందుటారని అందుకు మండలం ప్రజలందరూ సహకరించాలని ఆయన కోరారు.

# టార్గెట్స్ పేరుతో వేధింపులను అరికట్టాలి

**ఆశా యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు సంతోష, బిఆర్‌టియు అధ్యక్షుడు గోనె యువరాజు**



**నర్సంపేట, జూలై 21 (జనం సాక్షి) :** ఏ ఎన్ ఎస్ టార్గెట్ ల పేరుతో అధికారుల వేధింపులు అరికట్టాలని ఆశ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు సంతోష , బి ఆర్ టియు అధ్యక్షుడు గోనె యువరాజు ఆదివారం మాట్లాడుతూ ఆశ యూనియన్ వరంగల్ జిల్లా విస్తృతస్థాయి సమావేశం జిల్లా నాయకురాలు కలవాల లలిత అధ్యక్షతన గ్రీన్ రిసార్ట్ కన్వెన్షన్ హాల్లో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పనిచేస్తే పారితోషకం అని చెప్పి పారితోషికం లేనటువంటి పనులను అనేకం చేయించడం సరికాదని సబ్ సెంటర్ డ్యూటీలు జాబ్ చార్ట్ లో లేకున్నా సబ్ సెంటర్ డ్యూటీలు చేయాలని ఆశాల మీదికి ఒత్తిడి తేవడం సరికాదని అన్నారు. ఆశ వర్కర్లకు ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకోకపోతే భవిష్యత్తులో జరగబోయే బడ్జెట్ సమావేశాల సందర్భంగా చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మంజుల,రాష్ట్ర నాయకురాలు భవానీ,అనిత,జిల్లా నాయకులు నాగమణి,సంధ్య, మహేశ్వరి,రమ, మధులత, మాధవి, మధులత,జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి



**నెరడిగొండ జూలై21 (జనంసాక్షి)** రెండు రోజుల పాటు జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురు స్తున్న భారీ వర్షాల నేపథ్యంలో లోతట్టు ప్రాంత వాసులు అత్యవసరమైతే తప్ప బయటికి రాకూడదని మ ండల ఎంపీడీఓ రాజ్ వీర్ అన్నా రు.ఆదివారం రోజున మండలం లోని బొరిగాం సేవాదాస్ నగర్ గ్రామ ప్రజల ఇక్కట్లు చిన్న వర్షం పడితే చాలు వాగుదాటే తిప్పలు తప్పడంలేదు.ఇందులో భాగంగా మండల అధికారులు పర్యటించారు.కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు.అత్యవసరమైతే తప్ప బయటికి రాకూడదని తెలిపారు.ఆరెంజ్ జోన్లో ఉన్న వాసులు రెడ్ రిబ్బన్ బారిగేడ్లు దాటిపోవద్దని,లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యే అవకాశాలు ఉన్నాయి,ఎలాంటి అత్యవసరం ఉన్నా వెంటనే మాకు సంప్రదించాలని కోరారు.పర్యవేక్షణలో ఎంపీఓ లక్ష్మన్ జీపీ సెక్రెటరీలు గ్రామస్తులు ఉన్నారు.

## బైంసా పట్టణ పార్టీ కార్యాలయంలో పట్టణ కార్యవర్గ సమావేశం





### మున్సిపాలిటీ ఎలక్షన్లో గెలిపే లక్ష్యంగా అందరూ పని చేయాలి

**బైంసా జూలై 21 జనం సాక్షి** నిర్మల్ జిల్లా, ఆదివారం రోజు బైంసా పట్ట ణంలోని పార్టీ కా ర్యాలయంలో పట్ట ణ కార్యవర్గ సమా వేశం నిర్వహి ంచ డం జరిగినది దీని ముఖ్య ఉద్దేశం ఏమిటంటే రానున్న రోజులలో బైంసా పట్టణంలో జరి గే పురపాలక సంఘం (కౌన్సిలర్ ఎలక్షన్లలో) బైంసా పట్టణంలో నీ మున్సిపాలిటీని గెలుపే లక్ష్యంగ చేసుకొని బిజెపి తరఫున 14 కౌన్సి లర్ సీట్లు మున్సిపాలిటీ చైర్మన్ సీటు కైవసం చేసుకోవాలని ప్రతి ఒ క్క కార్యకర్త ఆ గెలుపు కోసం తన శాయశక్తుల సైనికుడిలా కష్ట పడాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీని య ర్ నాయకులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నూతనంగా నిర్ణయిం చబ డ్డ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోపాల్ సర్దా గారికి టౌన్ కమిటీ తర పు న సన్మానించడం జరిగినది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యు లు నారాయణ రెడ్డి అసెంబ్లీ కన్వీనర్ తాడేవర్ సాయినాథ్ టౌ న్ అధ్యక్షులు యానపోతుల మల్లేష్ కౌన్సిలర్లు గౌతం పిన్నే, రావుల పోశెట్టి, పట్టణ ఉపాధ్యక్షులు నందు భయ్యా పట్టణ ప్రధాన కార్య దర్శి భూ కిరణ్ కార్యదర్శి గోపాల్ సూత్రావే అందేలవారి , తోటరాజు బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ ముల్లవర్ అనిల్ మరియు మోర్చాలా అధ్యక్షులు భూథ్ అధ్యక్షులు పట్టణ కమిటీ పాల్గొనడం జరిగింది.

## సొంత ఇంటిలోనే దొంగతనానికి పాల్పడిన వ్యక్తి అరెస్ట్




**నిర్మల్ బ్యూరో, జులై21,జనంసాక్షి,**,సొంత ఇంటిలోనే దొంగ తనానికి పాల్పడిన వ్యక్తిని నిర్మల్ పట్టణ పోలీసులు అరెస్ట్ చేసారు. పట్టణ సిఐ కథనం ప్రకారం స్థానిక మహదేవపూర్ కాలనీ లో నివా సం ఉండే అనిత రాణి సోఫీనగర్ లోని ప్రభుత్వ పాఠశాలలో లో ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్నారు. ఎప్పటిలాగే 19-07-2024 రోజున ఉదయం స్కూల్ కి తన భర్త బైక్ పై వెళ్ళింది. సాయంత్రం తిరిగి ఇంటికి వచ్చి చూడగా ఇంటి డోర్ ఓపెన్ చేసి ఉంది. లోపల బీరువాలో వస్తువులు చిందరవందర గా ఉండటం చూసి వెళ్లి బీరువా చెక్ చేయగా అందులో ఉండే 8 తులాల బంగారు ఆభరణాలు కనిపించలేదు. ఎవరో గుర్తు తెలి యని దొంగలు దొంగిలించినారని వెంటనే ఆమె స్థానిక పోలీస్ స్టేషన్ లో కంప్లైంట్ ఇచ్చింది. కేసు నమోదు చేసిన పోలీస్ లు దర్యాప్తు లో భాగంగా చుట్టుపక్కల గల సీసీ టీవీ కెమెరాలను పరిశీలించి ఆమె భర్తనే దొంగతనం చేసినట్టు కనిపెట్టారు. అతనిని పట్టుకొని విచారించగా తనే నేరం చేసినట్టు ఒప్పు కున్నాడు. అతని నుండి 3,20,000 విలువ చేసే 8.1 తులాల బంగారు ఆభరణాలు మరియు 6 తులాల వెండి ఆభరణాలు స్వాదీనపర్చుకొని అతనిని రిమాండ్ కి తరలిం చారు. ప్రజలందరూ వారి ఇండ్ల ముందు, వ్యాపార సముదాయాల వద్ద సీసీ టీవీ కెమె రాలను ఏర్పాటు చేసుకోవాలని నేరాలను అరికట్టడం లో ఇవి ఎంతో తోడ్పడుతాయని పట్టణ సీఐ తెలిపారు.

## వంతెనల నిర్మాణం త్వరలో పూర్తి చేస్తాం

### ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్



**ఖానాపూర్ జూలై 21 (జనంసాక్షి )**నియోజకవర్గ పొలిమేరలో చేపట్టిన వంతెనల నిర్మాణాలను త్వరలో పూర్తి చేస్తామని ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ అన్నారు. ఆదివారం భారీ వర్షాలకు కొట్టుకుపోయిన తాత్కాలిక రోడ్డును ఆయన సందర్శించారు. మట్టితో పైపులపైన వేసిన రోడ్డు వర్షం కారణంగా కొట్టుకుపోవడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ప్రజలు సహకరించాలని త్వరలోనే పనులను పూర్తి చేస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెప్పారు. అలాగే తాత్కాలిక రోడ్డు నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం, వైస్ చైర్మన్ కావాలి సంతోష్, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు దొనికేని దయానంద్, ప్రధాన కార్యదర్శి షబ్బీర్ పాషా, పట్టణ అధ్యక్షుడు నిమ్మల రమేష్, నాయకులు పరిమి సురేష్, రాచమల్ల అశోక్, రాజ్ కుమార్, తదితరులు ఉన్నారు.

## అత్యవసరమైతే తప్ప బయటకు రాకూడదు

### ఎస్సై టివిఆర్ సూరి



**మంగపేట జూలై 21(జనం సాక్షి)**మండలంలో గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వాగులు వంకలు, చెరువుల సైతం పొంగిపొర్లుతున్నాయి. స్థానిక ఎస్సై టీవిఆర్ సూరి ఆది వారం మండ లంలోని శనగ కుంట, బొంబాయి గూ డెం గ్రామాలను పరిశీలించి లెవెల్ బ్రిడ్జిల వద్ద వరద ఉధృతి ఎక్కువ ఉండడంతో హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు.మండల వ్యాప్తంగా భారీ వర్షాల కురుస్తుండడంతో రోడ్లపైకి వస్తున్న వరదను దాటే ప్రయత్నం చేయొద్దు అని అత్యవసరమైతే తప్ప ఎవరు కూడ బయటకు రావద్దు అని వరదల పట్ల ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. పిల్లలు ఎవరుకూడ ఈతలకు వెళ్లకూడదని అలాగే చాపల వేటకు వెళ్లడం వంటివి చేయకూడదని అన్నారు.ముఖ్యంగా తడిచిన కరెంటు స్తంభాలకు దూరంగా ఉండాలి అని స్థానిక ఎస్సై టివిఆర్ సూరి తెలిపారు.ఈ కార్యక్రమంలో సెకండ్ ఎస్ఐ సురేష్, హెడ్ కానిస్టేబుల్ తాతారావు పాల్గొన్నారు.

## ప్రాణహిత మీదుగా దాటిస్తున్న 20 టేకు దుంగలు పట్టుకున్న ఫారెస్ట్ అధికారులు

**చెన్నూర్, జూలై, 21 (జనం సాక్షి)** కోటపల్లి మండలంలోని జనగామ వద్ద ప్రాణహిత నది మీదుగా దాటిస్తున్న అక్రమ 20 టేకు దుంగలు 3, 70, 000 విలువచేసే కలపను మహారాష్ట్ర నుండి ప్రాణహిత నది ప్రవా హంలో దుంగలను తేట్టగా పేర్చి కట్టి ప్రవాహము ద్వారా జనగామ ఒడ్డు నకు దాటించిన సమయంలో ఆదివారం తెల్లవారుజామున మాటు వేసి పట్టుకొని సీజ్ చేయడం జరిగిందని ఫారెస్ట్ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ రవి ఎఫ్ ఆర్ ఓ కోటపల్లి ,డి రవీందర్ ఎఫ్బి ఓ వెంచపల్లి ,కే లక్ష్మణ్ ఎఫ్ బి ఓ సిర్స, ఎండి నదీముద్దీన్ , సత్యానా రాయణ, నరేష్, బేస్ క్యాంప్ అధికారులు శ్రీనివాస్ అనిమల్ ట్రాకర్ ,సంపత్, అశోక్ వి సాగర్ ,నవాజ్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు

## భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలిఎస్ఐ సాయిబాబు




**భీమదేవరపల్లి జూలై(21)జనంసాక్షి)** గత మూడు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల పట్ల భీమదేవరపల్లి మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ముల్కనూర్ ఎస్ఐ సాయిబాబు పేర్కొన్నారు. భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ పోలీస్ స్టేషన్ లో ఆదివారం ఎస్ఐ మాట్లాడుతూ మండలంలోని ప్రజలు అత్యవసరమైతే నే తప్ప బయటకి రాకూడదని ప్రజలు, యువకులు, ఎవరు వాగులు చెరువులు వద్దకు వెళ్ళకూ డదని అన్నారు. సెల్ఫీల కోసం ఉధృతంగా ప్రవహిస్తున్న ప్రదేశాలకు వెళ్లి ప్రమాదాలకు గురు రావద్దని అన్నారు. రైతులు పంట పొలాల కాడికి వెళ్లకూడదాని విద్యుత్ ట్రాన్సఫార్మర్ల, విద్యుత్ వైర్ల ముట్టుకోవద్దన్నారు. వర్షానికి రోడ్లు కొట్టుకుపోయి గుంతలు ఏర్పడి అందులో నీరు నిల్వ ఉండి ఆ గుంతలు వాహనదారులకు కనిపించక ప్రమాదానికి గురి అయ్యే ప్రాణ నష్టం జరిగే ప్రమాదం ఉందని సూచించారు. కావున జాగ్రత్తగా. నెమ్మదిగా చూసుకొని ప్రయాణిం చండి ఏమైనా ఇబ్బందులు తలెత్తితే వెంటనే పోలీసులకు, 100 కి ఫోన్ చేసి పోలీసు వారి సహాయం పొందగలరని కోరారు.

## ఘనంగా మల్లికార్జున ఖ ర్గే జన్మదిన వేడుక



**చెన్నూర్, జులై, 21 (జనం సాక్షి)**పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏ ఐసీసీ అధ్యక్షులు మల్లి కార్జు న కర్గే జన్మదిన వేడుక లను కాంగ్రెస్ శ్రేణులు ఘ నంగా నిర్వహించారు. ఈ సందర్భ ంగా కాంగ్రెస్ శ్రేణు లు క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి ఖర్గే జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి మరియు పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఆదేశాల మేరకు అఖిలభారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున కర్గే జన్మదిన వేడుక జరపడం జరుగుతుందని ఆయన నాయక`త్వంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో బలమైన మెజార్టీతో గెలుపొ ందడం జరిగిందని ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆ దేవుడు వారిని ఆశీర్వదించాలని వారి నాయ కత్వం ఎల్లవేళలా కావాలని కోరడం జరిగింది. జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చీర్ల సుధాకర్ రెడ్డి, మాజీ మండలాధ్యక్షుడు గజ్జల అంకగౌడ్ ,ఎండి ఖలీల్, చెన్నూరి శ్రీధర్, పాతర్ల నాగరాజు, హిమవంత్ రెడ్డి, లింగం పల్లి మహేష్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గురు పౌర్ణమి సందర్భంగా గురువులకు సన్మానం



**ఖానాపూర్ జిల్లా 21 (జనంసాక్షి)**గురు పౌర్ణమి సందర్భంగా 1994-95 10వ తరగతి బ్యాచ్ కు చెందిన విద్యా ర్థులు గురువులను ఘనంగా సన్మానిం చారు. ఆదివారం వారి స్వగృహాలకు వెళ్లి పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించారు. 94-95 బ్యాచ్ విద్యా ర్థులకు విద్యను బోధించిన సురేఖ రాణి, వసంత, శ్రీదేవి ఉపాధ్యాయులను వారు సన్మాని ంచారు. మూడు దశాబ్దాల కాలం తర్వాత గురువులను గుర్తించి సన్మానించిన విద్యార్థుల అభిమానం పట్ల గురువులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పడాల రాజశేఖర్, సింహారాజుల బ్రహ్మం, భూసారపు గంగాధర్, మంగళపల్లి మహేందర్, నేత శ్యామ్, భోగ గణేష్, కైరం సురేష్ గౌడ్, మాలావత్ బిక్షపతి నాయక్, అల్లకొండ విశ్వ నాథ్, తదితరులు ఉన్నారు.

# ములుగు జిల్లాకు ప్రత్యేకంగా హెలిక్యాప్టర్ ఏర్పాటు చేయాలి

## సిపిఎం ఏజెన్సీ నాయకులు గుండెబోయిన రవిగౌడ్



**ములుగు బ్యూరో, జూలై21(జనం సాక్షి):-** బొగ్గుల వాగు అవతల ఉన్నా జగ్గన్న గూడెం గ్రామానికి మరియు గోత్తి కోయ గూడెం కు ప్రత్యేకంగా మూడు నెలలరేషన్ బియ్యం ముందు గా అందించాలి.ప్రత్యేకంగా ఏఎన్ఎం ను నియమించాలనీ సిపిఎం ఏజెన్సీ నాయకులు గుండెబోయిన రవిగౌడ్ అన్నారు.ములుగు (సర్వాపూర్ )మండలం లోని సర్వాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని బొగ్గుల వాగు ఉధృతంగా ప్రవహిస్తుండటం తో వాగు అవతల ఉన్నా జగ్గన్నగూడెం మరియు గొట్టే కోయగూడెం గ్రామ గిరిజనులు ఇప్పటినుండి మూడు నెలలు పాటు బాహ్య ప్రపంచానికి దూరంగా ఉంటారని వారికీ మౌళిక సదుపాయాలు కల్పించాలని కలెక్టర్ కి సిపిఎం ఏజెన్సీ నాయకులు గుండెబోయిన రవిగౌడ్ విజ్ఞప్తి చేశారు. ఈమెరకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బొగ్గుల వాగును సందర్శించడం జరిగింది.ఈసందర్భంగా రవిగౌడ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మూడు నెలలు పాటు బొగ్గుల వాగు వస్తుందని అన్నారు.ఈ వాగు ములుగు నియోజకవర్గం లోని కొత్తగూడెం మరియు గంగారాం మండలాల నుండి వస్తుందని అన్నారు. గత 10 సంవత్సరాల క్రితం జగ్గన్నగూడెం గ్రామానికి చెందిన ఇద్దరు అక్క చెల్లెలు ఇదే సమయం లో బొగ్గుల వాగు దాటే క్రమంలో కొట్టుకు పోవడం జరిగిందని అన్నారు.ప్రస్తుతం పోలీస్ మరియు రెవిన్యూ మరియు గ్రామ పంచాయతీ వారు వాగు నుండి పోకుండా గేట్లు పెట్టడం జరిగిందని అన్నారు.ఒక ఇద్దరిని రిస్క్ టీం మెంబెర్స్ ను ఏర్పాటు చేయాలనీ రవిగౌడ్ కలెక్టర్ ని కోరారు.అలాగే వైద్య సేవల కోసం ఒక ఏఎన్ఎం ను ప్రత్యేకంగా నియమించాలని అన్నారు.అలాగే మూడు నెలలకు సరిపడా బియ్యం ఇతర నిత్యావసర వస్తువులు ముందుగానే జెగ్గన్న గూడెం సేల్స్ డిపో కు పంపించాలని అన్నారు.ములుగు జిల్లాలో ప్రత్యేక పరిస్థితులదృష్ట్యా ఒక హెలికాప్టర్ తక్షణమే ఏర్పాటు చేసి ప్రజల ప్రాణాలు కాపాడాలని రవిగౌడ్ మంత్రి సీతక్కకి విజ్ఞప్తి చేశారు .గ్రామాల్లో కూడా ఇప్పటికే పోలీస్ మరియు ఆరోగ్య శాఖ రెవిన్యూ శాఖ ఆధ్వర్యంలో వర్షాలు ఎక్కువ గా పడుతున్నందున ఎవరు చెరువుల కాడికి పోవద్దని మరియు కరంట్ స్తంబాలు ముట్టు కోవద్దని ప్రచారం కూడా చేయడం జరిగిందని రవిగౌడ్ అన్నారు.

# లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు



**మంగపేట జూలై 21(జనంసాక్షి)**మండలంలో గత నాలుగు రోజులుగా విస్తృతంగా భారీ వర్షాలు కురుస్తుండడంతో ఆదివారం కాంగ్రెస్ పార్టీ మండలశాఖ అధ్యక్షుడు మైల జయ రాంరెడ్డి ఆధ్వర్యంలో లోతట్టు ప్రాంతాలను పరిశీలించారు.అనంతరం రాజుపేట లోని ముసలమ్మ వాగు వరద ఉధృతి కి భూమి కోతకు గురికావడం జరుగుతుందని విషయాన్ని తెలుసుకొని వెంటనే ఆ ప్రాంతాన్ని పరిశీలించి సమస్యను రాష్ట్ర పంచాయతీరాజ్,గ్రామీణ అభివృద్ధి %ు% స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క కు ఫోన్ ద్వారా వివరించగా వెంటనే స్పందించిన మంత్రి సీతక్క 800 మీటర్ల రివీట్ మెంట్ కట్టడానికి అనుమతులు జారీ చేసినట్టు మైల జయరాంరెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యానయ్య,



జిల్లా సెక్రెటరీ మాసిరెడ్డి వెంకటరెడ్డి, మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు కొంకతి సాంబశివరావు, సింగిల్ విండో డైరెక్టర్ గంట సునీత రామారావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చందర్లపాటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గురు పౌర్ణమి సందర్భంగా



**బచ్చన్నపేట జూలై 21 ( జనం సాక్షి)**గురు పౌర్ణమి పురస్కరించుకొని బచ్చన్నపేట ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో బచ్చన్నపేట విలేకరులకు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు తెలుకంటి మురళి నమస్తే తెలంగాణ.,గౌరవ అధ్యక్షుడు ముసిని విరయ్యగౌడ్ (ఆంద్రజ్యోతి) సన్మానించారు మిగతా విలేకరులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జగింలి బిక్షపతి(సాక్షి), మేకల శ్రీనివాస్ రెడ్డి(ఆంధ్రప్రభ),రెడ్డబోయిన హరికుమార్(వార్త),మాల్యాల బాలనర్సయ్య (జనంసాక్షి) ,మంచాల సంతోష్ (సూర్య),గర్ణపల్లి కరుణాకర్ (ఈనాడు),పంబాల మల్లేషం (మనం),సందెల సిద్దులు(నవతెలంగాణ),తెలుకంటి శ్రీనివాస్(ప్రజపక్షం) గంట తిరుమల్ రెడ్డి (వెలుగు), తాటిశెట్టి బాస్కర్(ఎస్ఎస్.సి చానల్),కొనేటి స్వామి( మన తెలంగాణ) సన్మానించిన అనంతరం గౌరవ అధ్యక్షులు వీర గౌడ్. అధ్యక్షులు తేలు కంటి మురళి. మాట్లాడుతూ విలేకరుల సమస్యలపై నిరంతరం పోరాడతామని వారు తెలిపారు. సీనియర్లను గురువా భావించే తోటి పాత్రికేయులు మమ్మల్ని సన్మానించడం ఎంతో గర్వకారంగా ఉందని ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్ష. అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలిపారు

# ప్రజలు అప్రమత్తం గా ఉండాలిమంత్రి శ్రీధర్ బాబు



**మల్హర్, జూలై 21(జనంసాక్షి)**గత మూడు రోజులుగా ఏడా తెరుపు లేకుండా కురుస్తున్న భారీ వర్షాల వల్ల భూపాలపల్లి జిల్లా లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తు జాగ్రత్తలు పాటించాలని రాష్ట్ర ఐటి,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీదర్ బాబు ప్రజలకు సూచించారు.ఈ సందర్భంగా మాట్లాడారు భూపాలపల్లి జిల్లాలో భారీ వర్షాలు వరద నీటి ప్రవాహాల వల్ల ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటూ అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు అన్ని విధాల సహాయ సహకారాలను అందించాలని జిల్లా కలెక్టర్, జిల్లా పోలీసు అధికారులను ఆదేశించారు. వర్షాలు కురుస్తున్న సందర్భంగా పట్టణ ప్రజలు, మారుమూల ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా శిథిలావస్థలో ఉండి కూలిపోయే పరిస్థితిలో ఉన్న ఇండ్లలో ఉండేవారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, వాగులు చెరువుల నీరు చేరే అవకాశం ఉన్న లోతట్టు గ్రామాల ప్రాంత ప్రజలను గుర్తించి వారిని సురక్షిత ప్రదేశాలకు అధికారులు వెంటనే తరలించాలని, ప్రజలకు ఇలాంటి ముప్పు రాకుండా వారికి ఎప్పటికప్పుడు తగిన జాగ్రత్తలతో మంచి సౌకర్యాలు కల్పించాలని కోరారు.చెరువులు, కాలువలు, కుంటల వద్ద ఏలాంటి ప్రమాదాలు జరగకుండా నీటి ప్రవాహం ఉన్నచోట రాకపోకలపై దృష్టి సాధించాలని తెలియజేశారు.ముఖ్యంగా విద్యుత్ స్తంభాలు ట్రాన్స్ఫార్మర్లు ఉన్నచోట విద్యుత్ అధికారులు అప్రమత్తంగా ఉండి ప్రజలకు తగిన సూచనలు అందించాలని కోరారు.గోదావరినది పరివాహక ప్రాంతాల్లో, కాలువలు చెరువుల ప్రాంతాల్లో పశువులను, మేకలను మేపడానికి, చేపలు వేటకు గాని ఎవరు వెళ్ళవద్దని కోరారు.ప్రజలకు ఎలాంటి ప్రమాదం తలెత్తకుండా పోలీస్ శాఖ పరంగా తగిన ఏర్పాట్లతో ముందస్తుగా పకడ్బందీ చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని ప్రజలు పోలీసు వారి సూచనలు సలహాలు పాటిస్తూ సహకరించగలరు.లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. వాహనదారులు ప్రయాణించేటప్పుడు జాగ్రత్తగా ప్రయాణించండి. వర్షానికి రోడ్లు కొట్టుకుపోయి,గుంతలు ఏర్పడి అందులో నీరు నిల్వ ఉండి ఆ గుంతలు వాహనదారులకు కనిపించక ప్రమాదానికి గురి అయ్యి ప్రాణ నష్టం జరిగే ప్రమాదం ఉంది. జాగ్రత్తగా, నెమ్మదిగా చూసుకొని ప్రయాణించండి. ఈ వర్షాలకు కల్వర్టు, చిన్న బ్రిడ్జి ల వద్ద నీరు ప్రవహిస్తున్నప్పుడు వాహనాలతో దాటడానికి సాహసం చేయవద్దని కోరారు.

# గుడిసె వాసులకు పట్టాలు ఇవ్వాలని ఎమ్మెల్సీకి సీపీఎం వినతి



**బచ్చన్నపేట జూలై 21 ( జనం సాక్షి)**బచ్చనపేట మండలం చిన్న రామ చర్ల గ్రామపంచాయతీ లో గల 174 సర్వే నెంబర్ లో గుడిసెలు వేసుకున్న పేదలందరికీ ఇండ్ల పట్టాల కోసం తెలంగాణ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోవాలని వారికి పట్టాలి ఇచ్చి సహకరించాలని వరంగల్ ఖమ్మం నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు సిపిఎం వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం బచ్చన్నపేట మండలం ఇన్చార్జి సుంచు విజేందర్ మాట్లాడుతూ వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ అయిన తీన్మార్ మల్లన్న కొమురవెల్లి నుండి జనగామ కు వస్తున్న సందర్భంగా బచ్చన్న పేట లో సిపిఎం బృందం తీన్మార్ మల్లన్న కలిసి వినతి పత్రం ఇచ్చిన సందర్భంగా తీన్మార్ మల్లన్న సానుకూలంగా స్పందించి మీ సమ స్యను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి గుస వాసులకు పట్టాలు వచ్చే విధంగా సహక రిస్తానని వారు అన్నారని ఆయన తెలిపారు. అదేవిధంగా గుడిసెలు వేసుకున్న గుడిసె వాసుల కాలనిలో మౌలిక వసతులు కల్పిం చాలని ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన మాట అయినా సొంత ఇంటి స్థలం ఉన్న వారికి ఐదు లక్షల రూపాయలు మరియు సొంత ఇంటి స్థలం లేని వారికి ఇంటి స్థలంతోపాటు ఐదు లక్షల రూపాయలు ఇస్తానన్న హామీని గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిలబెట్టుకోవాలన్నారు. అక్రమంగా పేదలపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్, మండల కమిటీ సభ్యులు రామగల్ల అశోక్ భూ పోరాట కన్వీనర్ పర్వతం నర్సింహులు, కడకంచి బాలరాజ్ చింతల కరుణాకర్ సమ్మయ్య, కనకయ్య తదితరులు పాల్గొన్నారుఋ

# గురు పౌర్ణమి సందర్భంగా సన్మానం



**వరంగల్ ఎంజీఎం జూలై 21 (జనంసాక్షి):** వరంగల్ రామన్నపేట లోని డాక్టర్ .ఏ . రాజేంద్రప్రసాద్ భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హంటర్ రోడ్ శాయంపేట్ ప్రాంతం లో నివాసముంటున్న బ్రహ్మశ్రీ. ఆడెపు. శ్రీహరి సిద్ధాంతి, పంచాంగ కర్త ను ఈరోజు ట్రస్ట్ చే ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ సందర్భంగా మేనేజింగ్ ట్రస్ట్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ శ్రీహరి సిద్ధాంతి గారు గత 70 సంవత్సరాల నుంచి పౌరోహిత్యము, జ్యోతిష్యము చేస్తూ గత 50 సంవత్సరాల నుండి పంచాంగ కర్త, స్వయంగా పంచాంగం రాస్తూ ఉచితంగా పద్మ బ్రాహ్మణులకు మరియు ఇతరత్రా అందరికీ పంపిణీ చేస్తున్నారు. వీరు కేవలం వరంగల్లోనే కాక తెలంగాణ మరియు ఇతర రాష్ట్రాలు మహారాష్ట్ర, సోలాపూర్ మరియు ఇతర రాష్ట్రాల్లో వీరిని అక్కడ పద్మ బ్రాహ్మణులు ఇతరులు ఘనంగా సన్మానిస్తూ ప్రశంసా పత్రములు ఇవ్వడం జరిగినది. ముఖ్యంగా వీరు నా వివాహ కార్యక్రమం కూడా వీరి ఆధ్వర్యంలో జరిగినది. మీరు ఇంకా ఈ సేవలు కొనసాగిస్తున్నారు ప్రజలకు అందుబాటులో ఉంటూ పద్మ బ్రాహ్మణులకుతగు సూచనలు ఇస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్ శ్రవణ్, బ్రహ్మశ్రీ. మల్లిపెద్ది కృష్ణశాస్త్రి, చంద్రమౌళి, మహేందర్ మరియు అక్కడి ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అధికారులు అప్రమత్తంగా ఉండాలి

## ఆడిషనల్ కలెక్టర్ కె వెంకటేశ్వర్లు

## భారీ వర్షాల నేపథ్యంలో



**మల్హర్, జూలై 21(జనంసాక్షి)** భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ కె వెంకటేశ్వర్లు కెజిబివి హాస్టల్ ను సందర్శించి పిల్లలకు తీసుకోవలిసిన జాగ్రత్త లు సిబ్బంది కి తెలియజేసారు. ఆహార సామాగ్రి, స్టోర్ తదితర పరిసరాలు పరిశీలించి వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో విద్యార్థులు ఆరోగ్య విషయాల పై పలు సూచనలు హాస్టల్ సిబ్బంది కి చేప్పారు. అలాగే వల్లెంకుంట గ్రామం లోని ఊరచెరువు ను పరిశీలించి సలహాలు సూచనలు ఇచ్చారు. రానున్న 48 గంటల పాటు తుపాన్, అల్ప పీడనం వలన అధిక వర్షాలు ఉన్నందున, శిదిలావస్థ లో ఉన్న ఇంట్లో నివాసం ఉంటున్నా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలి అని అధికారులను ఆదేశించారు. బొగ్గులవాగు, మానేరు వరదను పరిశీలించి రెవిన్యూ అధికారులకు, ఇరిగేషన్ అధికారులకు పలు సూచనలు చేశారు. భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అందరు ప్రజలకు అందుబాటులో ఉండాలి అని అధికారులను ఆదేశించారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన పోగుల సారంగపాణి



**స్టేషన్ ఘన్పూర్ , జులై 21 , ( జనం సాక్షి ) :** మండలంలోని చాగల్ గ్రామంలో చేపూరి యాదగిరి (రిక్షా) మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకు న్న కబడ్డీ అసోసియేషన్ జనగామ జిల్లా అధ్యక్షుడు, స్టేషన్ ఘన్పూర్ సర్పం చుల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు, మున్నూరు కాపు సంఘం జనగామ జిల్లా అధ్యక్షుడు పోగుల సారంగపాణి ఆదివారం రోజున గ్రామంలోని మృతుడి ఇంటికివెళ్లి,వారి పార్థివ దేహాన్ని సందర్శించి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి 2 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో పోగుల సారంగపాణి తో పాటు కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్య క్షుడు చేపూరి కుమార్,కాంగ్రెస్ పార్టీ నాయకులు చేపూ రి ప్రభాకర్, ఆకుల నాగరాజు, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు ఐలాపాక శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల యువజన నాయకుడు చేపూరి రాజశేఖర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పొన్న రాజేష్, చేపూరి రాజే ష్,పార్టీ శ్రేణులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నిండు కుండల తలపిస్తున్న ప్రణహిత గోదావరి

## మేడిగడ్డ బ్యారేజీ 85 గేట్లు ఎత్తివేత

## 4 లక్షల 87 010 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల



**మహదేవపూర్ జూలై 21 (జనంసాక్షి ).** నాలుగు రోజు లుగా ఎడతెరిపి లేకుండా తెలం గాణ మహారాష్ట్ర చత్తీస్గడ్ ఎగువన కురుస్తున్న వర్షాలకు కాలేశ్వరం ప్రణహిత గోదావరి లో వరద నీరు గంటగంటకు చేరడంతో గోదావరి పరవళ్ళు దోక్కుతుంది. అన్నారం చంద్రుపల్లి గ్రామాల మధ్యలో ఉన్న వాగువంతెనపై నీరు జలమయమై ఆయా గ్రామాలకు చెందిన ప్రజల రాకపోకలు నిలిచిపోయాయి. ఆదివారము మేడిగడ్డ బారేజ్ లోకి నీటి ప్రవాహం ఉధృతి పెరగడంతో మేడిగడ్డ బారేజ్ 85 గేట్లు ఎత్తి నాలుగు లక్షల 87010 క్యూసెక్కుల నీటిని దిగువగు విడుదల చేసినట్లు ఇరిగేషన్ అధికారులు వెల్లడించారు. ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురియడవల్ల జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మహదేవపూర్ పలిమెల మండలాల్లోని లోతట్టు గ్రామాల్లో పర్యటించి ప్రజలు అప్రమత్తంగా ఉండేందుకు కిందిస్థాయి అధికారులకు సూచించారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండండి

**ధర్మసాగర్ జులై 21 జనం సాక్షి** ధర్మసాగర్ మరియు వేలేరు మండల ప్రజలకు సిఐ ఎ.మహేందర్ విజ్ఞప్తి. ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా,చెరువుల నిండి వాగులు వంకలు పొరలే అవకాశం ఉన్న కారణంగా, రెండు మండల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని వర్షానికి తడిసిన కరెంటు పోల్స్ ను.ముట్టుకోకూడదు.ప్రయాణించే రోడ్లపై వరదలు పోతుంటే వాటిని దాటడానికి ప్రయత్నించకూడదు.

# ఆర్యవైశ్య పట్టణ మ్యూచువల్ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ సర్వసభ్య సమావేశం



**వరంగల్ ఈస్ట్, జూలై 21 (జనం సాక్షి)** వరంగల్ నగరంలోని ఆర్యవైశ్య సత్రంలో ఆదివారం ఆర్యవైశ్య పట్టణ మ్యూచువల్ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ సర్వసభ్య సమావేశం పెద్ద మనుషుల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు గోల్డెన్ వాసవి గంగాదేవి పల్లి బొల్లి కుంట ఫేస్ వన్ ఫేస్ టు లో సభ్యుల తో సమావేశ నిర్వహించారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా మ్యూచువల్ ఎయిడెడ్ హౌసింగ్ సొసైటీకి ఎన్నికలు నిర్వహించలేదు. సమావేశాన్ని కూడా ఏర్పాటు చేయలేదు. అంతేకాకుండా సొసైటీ క సంబంధించిన లావాదేవీలను కూడా సభ్యులకు తెలియజేయలేదు అని తెలిపారు. ఐదుగురుతో ఏర్పడినటువంటి కమిటీ అతి త్వరలో సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించి కొత్త కార్యవర్గాన్ని ఏర్పాటు చేయాలని కూడా తీర్మానించారు. అంతేకాకుండా బుల్లికుంట వద్ద గల ఫేస్ టు ల డబ్బులు కట్టినా కూడా రిజిస్ట్రేషన్ చేయించకపోవడంపై పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా బొల్లి కుంట ఫేస్ వన్ ,గోల్డెన్ వాసవి సిటీ మరియాపురం లో అభివృద్ధి పనులు చేయకపోవడంతో అక్కడ నివాసాలు ఏర్పరచుకోవడానికి అనువైనటువంటి పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బొల్లి కుంట ఫేస్ వన్ లో రిజిస్ట్రేషన్ చేసుకున్న కొందరు తమకు రిజిస్ట్రేషన్ లో ఉన్న విధంగా కాకుండా తక్కువ స్థలం ఉండడాన్ని నిరసన వ్యక్తం చేశారు .తమకు న్యాయం జరగాలని కోరారు. అంతేకాకుండా కూడా కు మార్ట్ గేజ్ లో ఉన్న దాన్ని కూడా ఇతరులకు రిజిస్ట్రేషన్ చేయించినట్లు పలువురు బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు త్వరలో సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేసి కొత్త కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు ఫైమన్ కమిటీ తెలిపింది. ఈ సమావేశంలో వేణు శెట్టి సదా కుమార్, రవ్వ ఓం ప్రకాష్, గుండా సంతోష్ కుమార్, కూరగాయల రవీందర్, నిర్మల, కళా రాజేశ్వరరావు, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, తోట పూర్ణచందర్, యాద వేణుగోపాల్, యాద విద్యాసాగర్, త్రిపురాధి రాణి, చందుపట్ల మార్కండేయ, తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

## ఎస్సై సాంబమూర్తి



**రేగొండ(గణపురం) జూలై 21(జనం సాక్షి)**పిభారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై సాంబమూర్తి అన్నారు. గత మూడు రోజులు ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలను దృష్టిలో ఉంచుకొని ఆయన మాట్లాడుతూ రానున్న రెండు రోజులు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తా యని వాతావరణం శాఖ వారు హెచ్చరికలు జారీ చేయడం జరిగినది.మండలంలోని ప్రజలు అప్రమ త్తంగా ఉండగలరని,ప్రజలు రైతులు చెట్ల కింద, కరెంటు స్తంభాల కింద, కరెంటు తీగల కింద, నివసించరాదని, పశువులను చెట్ల కింద కరెంటు పోల్స్ కింద కట్టి వేయకూడద.న్నారు. వాగులు, వర్రెలు, ఎక్కువ గా ప్రవహించే సమయంలో దాటే ప్రయత్నం చెయ్యకూ డదని, చెరువులు ముత్తడి టైములో ప్రజలు చాపల కోసమని నీటిలోకి దిగకూడదన్నారు.శిథిలావస్థలో ఉన్న ఇండ్ల యందు నివసించకుండా శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో ఉన్న కుటుంబాలు దగ్గర్లో ఉన్న తెలిసిన వాళ్ళ ఇల్లాయందు గానీ ప్రభుత్వ భవనాలు, పాఠశాలలు, గ్రామపంచాయతీలు, రైతు వేదికల యందు, ప్రస్తుతం నివాసం ఉండగలరనీ,అందుబాటులో నివాస స్థలములు లేకుంటే పోలీసువారికి తెలియపరిస్తే పోలీసు వారు,రెవెన్యూ అధికారులు పునరావాసం కల్పించే విధంగా చూస్తామన్నారు.ప్రజలు నీటితో ఎలాంటి సాహసర చేయకుండా, వాగులు ఉప్పొంగి ,చెరువు కట్టలు తెగి,చెట్లు పడిపోయిన,కరెంటు స్తంభాలు కూలిపోయిన, శిథిలావస్థలో ఉన్న ఇల్లు కూలిపోయిన వెంటనే ఉన్న సంబంధిత అధికారులకు తెలియజేయలన్నారు.

# రైతు బీమా చేసుకోండి

**ఖానాపూర్ జూలై 21 (జనంసాక్షి)** మండలంలోని అర్హులైన రైతులందరూ రైతు బీమా చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఆసం రవి ఒక ప్రకటనలో తెలిపారు. కొత్త పట్టాదారు రైతులకు జూన్ 28 వరకు పట్టా పాస్ పుస్తకము వచ్చిన వారు ఆగస్టు 5వ తేదీలోగా రైతు బీమా చేసుకోవచ్చున్నారు. అలాగే ఇంతవరకు రైతు బీమా చేసుకోని రైతులు మాత్రమే ఈ రైతు బీమాకు అర్హులన్నారు. గతంలో భీమా చేసుకున్న రైతులు చేర్పులు మార్పులు చేసుకోవడానికి ఈనెల 30 వరకు గడువు ఉన్నట్లు తెలిపారు. రైతు బీమా చేసుకోదలచిన రైతులు దరఖాస్తు ఫారం, రైతు పట్టాదారు పాసుపుస్తకము లేదా తహసీల్దారు డిజిటల్ సంతకంతో కూడిన డిఎస్ ప్రతి, రైతు ఆధార్ కార్డు, నామిని ఆధార్ కార్డులను వెంట తీసుకు రావాలన్నారు. 14 ఆగస్టు 1965 నుండి 14 ఆగస్టు 2006 మధ్య కాలంలో జన్మించిన రైతులు రైతు బీమాకు అర్హులని ఆయన పేర్కొన్నారు.

# ఆదివాసీలను అడ్డుపెట్టుకోవడం సరికాదు



**ఖానాపూర్ జూలై 21 (జనంసాక్షి)** ఐసిడిఎస్ ఖానాపూర్ ప్రాజెక్టు పరిధిలో సిడిపిఓ, అంగన్వాడీ టీచర్ ల గొడవల మధ్య ఆదివాసీలను అడ్డు పెట్టుకోవడం సరికాదని జిల్లా ఆదివాసి కులాల ఐక్యవేదిక నాయకుడు అంకుష్ పటేల్ అన్నారు. ఆదివారం ఆయన ఖానాపూర్, పెంబి, కడెం, మామడ మండలాల ఆదివాసి నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. పెంబి మండలంలోని షేట్పపల్లి అంగన్వాడి టీచర్, కొందరు నాయకులు ఉద్దేశ పూర్వకంగా తప్పుడు ప్రచారం చేస్తున్నారని వారు ఆరోపించారు. తాము స్వయంగా ఆదివాసి ఆయాలను, అంగన్వాడీ టీచర్లను విచారించామని ఎలాంటి తప్పులు తమ దృష్టికి రాలేదని అన్నారు. తాము విచారించిన నివేదికను జిల్లా కలెక్టర్ కు ఆదివాసి సంఘం తరపున వివరిస్తామన్నారు. ఆదివాసీలకు కళంకం తెచ్చే విధంగా ఎవరు ప్రవర్తించినా వారిని ఉపేక్షించేది లేదన్నారు. దళిత అధికారిపై తప్పుడు ఆరోపణలు మానుకోవాలని ఈ సందర్భంగా వారు ఉద్ఘాటించారు. ఈ విలేకరుల సమావేశంలో ఆదివాసి నాయకులు సార్ మేడి అంకుష్ రావు పటేల్, ఆదివాసి సంఘం పెంబి మండల అధ్యక్షుడు టేకం భీమ్ రావు, ఉపాధ్యక్షుడు వెడమ శేఖర్, ఆదివాసి నాయకులు కుడిమేత మధు, సహదేవ్, ఆదివాసీ సంఘం ఖానాపూర్ మండల శాఖ అధ్యక్షుడు మడావి లింగు, సార్ మేడి ఆడే మధు, నాయకులు నైతం మారుతి, దత్తురాం, వసంతరావు, దుర్గు, ఆత్రం బాపురావు, మడావి దేవరావు, సూర్య భాను, తదితరులు ఉన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల హామీలను నెరవేర్చాలి

**ఈ అసెంబ్లీ సమావేశాల్లో ప్రకటన చేయాలి**

**టియూఎఫ్ ఫోరం నాయకులు**



**మల్హర్, జూలై 21(జనంసాక్షి)**తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వంఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని అందుకు ప్రభుత్వం ఈ అసెంబ్లీ సమావేశాల్లో ప్రకటన చేసి తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షలు నెరవేర్చాలని టియూఎఫ్ ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలోజు సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు. టియూఎఫ్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఆదివారం మండల కేంద్రమైన తాడిచర్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఉద్యమ కారులు మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమ కారులను ప్రభుత్వం గుర్తించి వెంటనే ప్రతి ఉద్యమ కారునికి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యమ కారులను తీవ్రంగా మోసం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మ్యానిఫేస్టోలో ఇచ్చిన హామీ మేరకు 250 గజాల ఇంటి స్థలం, ఫింఛన్, బస్సు. ట్రైన్ హెల్త్ కార్డులు ఇచ్చి జార?ండ్ తరహాలో ఉద్యమకారులను ఆదుకోవాలని అందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు క్యాబినెట్ మంత్రి వర్గం ఉద్యమ కారుల అంశంపై ఈ అసెంబ్లీ సమావేశాల్లో ప్రకటన చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బోయిని రాజయ్య యాదవ్, మండల అధ్యక్షులు ముడితనపెల్లి ప్రభాకర్, ప్రదాన కార్యదర్శి బూడిద సతీష్, ఉపాధ్యక్షులు చొప్పరి రాజేందర్ ( రాజు ) , మహిళా అధ్యక్షురాలు బండారి యశోద, టియూఎఫ్ స్టేట్ మెంబర్ దుబాసి పార్వతక్క, గడ్డం జిల్లా అధ్యక్షురాలు గడ్డం సమ్మక్క, మీనుగు నాగయ్య, కోట చంద్రమౌళి, అవిర్నేని పురుషోత్తం రావు, షేక్ చాంద్ పాషా, బండారి శంకరయ్య, ఆకుల రాజేశం, షేక్ చాంద్ పాషా, కోట నవీన్, ఊట్నూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే నాయినికి జన్మదిన శుభాకాంక్షలు




**స్టేషన్ ఘన్పూర్, జులై 21 , ( జనం సాక్షి ) :**వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎం ఎల్ఏ నాయిని రాజేం దర్ రెడ్డి జన్మదినం సందర్భంగా హన్మకొండ ఎంఎల్ఏ క్యాంప్ కార్యాలయంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జి కొలిపాక సతీష్, వారి పిల్లలు ఈశ్వర్ ప్రసాద్,వర్షిణి లతో కలిసి ఆదివారం రోజున నాయిని రాజేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కి పూల బొకే ఇచ్చి,మెమోంటో అందిం చి శుభాకాంక్షలు తెలిపి నిండు నూరేళ్లు ఆయురారో గ్యాలతో ఉండాలని,మరిన్ని ఉన్నత పదవులు పొందా లని ఆ భగవంతున్ని కోరడంజరిగిందని సతీష్ తెలిపా రు. ఈ కార్యక్రమంలో శరత్,శ్రీకాంత్ తదితరులు పాల్గొ న్నారు.

# శాఖంబరిగా శ్రీ భద్రకాళి అమ్మవారు

**అమ్మవారిని దర్శించుకున్న వేలాదిమంది భక్తులు**

**భక్తులకు అన్ని రకాల ఏర్పాటుచేసిన నిర్వాహకులు**



**వరంగల్ ఈస్ట్, జూలై 21 (జనం సాక్షి)** వరంగల్ నగరంలో ని చారిత్రక శ్రీ భద్రకాళి దేవాల యంలో శాఖంబరి ఉత్సవాల సంద ర్భంగా శ్రీ భద్రకాళి అమ మ్మవారిని ఆదివారం శాఖం బరిగా వివిధ రకాల కూర గా యలు ఆకుకూరలతో పండ్లతో అలంకరించారు ఈ సంద ర్భంగా ఆలయ ప్రధాన అర్చ కులు భద్రకాళి శేషు తోపాటు పలువురు వేద పండితులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈనెల 6 నుండి ప్రారంభమైన శాకంబరీ ఉత్సవాల్లో భాగంగా గురువారం అమ్మవారిని శాకంబరీగా అలంకరించి పూజ నిర్వహించడం జరిగింది అంతకుముందు ఉదయం నాలుగు గంటలకు శ్రీ భద్రకాళి అమ్మవారి నిత్యాహన్య కము అనంతరం ఉపలభ్యమగు పలు విధములైన శాకములచే కూరగాయలచే అమ్మవారికి శాకంబరీ అలంకారం చేయడం జరిగింది . ఉదయం 9 గంటల నుండి సర్వదర్శనం, వృద్ధి హోమం, బలి ప్రధానం, మహా పూర్ణాహుతి హబృతం మహదాశిర్వచనం తీర్థ ప్రసాద వితరణ మొదలైన కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలవ కుండా ఉండేందుకు ఆలయ ఈవో శేషు భారతి తోపాటు సిబ్బంది అన్ని రకాల ఏర్పాట్లు చేశా రు. ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తున్న కూడా భక్తులు అమ్మవారిని దర్శించుకు నేందుకు గంటల తరబడి క్యూ కట్టారు. వరంగల్ పోలీసులు భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సేవలు అందించారు. అదేవిధంగా భద్రకాళి ఆలయ నిర్వహకులు మహా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి భద్రకాళి అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.

# బొమ్మల గుడిలో శాకంబరి వేడుకలు

**వరంగల్ ఈస్ట్, జూలై 21 (జనం సాక్షి)** గురు పౌర్ణమి పురస్కరించుకొని శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవస్థానం ( బొమ్మల గుడి )కరీమాబాద్ వరంగల్ లో గురువారం ఉదయం 10 గంటలకు దుర్గ అమ్మవారికి అభిషేకం అనంతరం అమ్మవారికి అన్ని కూరగాయలతో శాకాంబరితో అలంకరణ ఆలయ ప్రధాన అర్చకులు కాపర్తి శంకర్ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగినది. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు ఓగిలిశెట్టి అనిల్ కుమార్, ఆలయ మాజీ చైర్మన్ కొమ్మనీ రాజేందర్ అయ్యగారు కాపర్తి శివ, బొమ్మల శ్వేత, శ్రీకాంత్, ఆర్ఎంపీ డాక్టర్ శ్రీనివాస్ కల్వ అనిల్ మహిళా మహిళా మండలి సభ్యులు పెద్ద ఎత్తున దర్శనం చేసుకున్నారు. అనంతరం తీర్థప్రసాదాలు ఇవ్వడం జరిగింది..



# గురుపౌర్ణమి సందర్భంగా సాయిభోజన్, దుప్పట్ల పంపిణీ

**కుర్రేఘూడ్ గ్రామంలో గిరిజనులకు అన్నదానం**

**వర్షాకాలం, చలికాలం నేపథ్యంలో దుప్పట్ల పంపిణీ**

**బాయిజమ్మ సాయి సేవా ట్రస్టు ఆధ్వర్యంలో కార్యక్రమాలు**




**బెల్లంపల్లి, జులై 21, (జనంసాక్షి )**గురు పౌర్ణమిని పురస్కరించుకుని బెల్లంపల్లి నియోజకవర్గంలోని కాసిపేట మండలం కుర్రేఘూఢ్ గ్రామంలో ఆదివారం మధ్యాహ్నం సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో గిరిజనులకు, అన్నార్తులకు సాయి భోజన్ అన్నదానం చేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్-రాజేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలోని గిరిజనులు, అన్నార్తులు సాయి భోజన్ అన్నదాన కార్యక్రమాన్ని వినియోగించుకున్నారు. వారందరూ అన్నదానం చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వారికి మరియు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు- గిరిజనులకు దుప్పట్లు పంపిణీ.కాసిపేట మండలంలోని మారుమూల గిరిజన గ్రామం అయిన కుర్రేఘూట్ గ్రామంలో ఉన్న గిరిజనులకు ప్రస్తుత వర్షాకాలం మరియు రానున్న చలికాలం నేపథ్యంలో దుప్పట్లు పంపిణీ చేశారు. బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ఈ మేరకు చొరవ తీసుకొని దాతల సహకారంతో దుప్పట్లు కొనుగోలు చేసి ఇక్కడి గిరిజనులకు పంచిపెట్టారు. తమ అవసరాన్ని గుర్తించి చక్కని దుప్పట్లు పంచిపెట్టిన ట్రస్ట్ వారికి ఈ సందర్భంగా అక్కడి గిరిజనులు కృతజ్ఞతలు తెలియజేశారు. సాయినాథుని ఆశీర్వచన బాయిజమ్మ ఆలోచన, ట్రస్ట్ వారి ఆచరణ.ప్రపంచానికి ప్రేమ తత్వాన్ని, సేవా మార్గాన్ని బోధించిన సాయినాథుని ఆశీర్వాదంతో ఆకలితో అలమటించే సాటివారి కడుపు నింపాలనే బాయిజమ్మ ఆలోచనతో వారి మార్గంలో నడుస్తూ సేవా కార్యక్రమాలను ఆచరిస్తున్నట్లు బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ రాజేశ్వరి తెలిపారు. వివిధ పండుగలను మరియు ప్రత్యేక దినోత్సవాలను పురస్కరించుకుని అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. నిత్య అన్నదానం తో పాటు వారం వారం బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మహా అన్నదానం. పలు సందర్భాలలో గిరిజన, కడు పేదరిక గ్రామాలలో అన్నదానం, దుప్పట్ల పంపిణి, బట్టల పంపిణీ వంటి ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు- అన్నదానం చేద్దాం కలిసిరండి.ట్రస్ట్ ద్వారా “ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరిద్దాం-అన్నదానంతో తృప్తి పరుద్దాం” అని ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్-రాజేశ్వరి పిలుపునిచ్చారు. సేవే లక్ష్యం, సేవే మార్గంతో ట్రస్ట్ కొనసాగుతుందని,మానవ సేవే మాధవ సేవ అని త్రవిద్య, శ్రవిద్య, త్రయాక్షర్ గార్లు తెలిపారు ఈ సేవా కార్యక్రమములో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు జేరిపోతుల చంద్రకళ, డి మధుకర్, నల్ల అంబిక శ్రీనివాస్ , గోనె మంజుల శ్రీనివాస్, సేవకులు కోలా గోపాల్, రోహిత్, ఎండి యూసుఫ్ , కాడపాక మహేందర్, పోతురాజుల తిరుపతి, ఆరుట్ల మౌనిక, జక్కుల పోషన్న, డాక్టర్ పేరం రమేష్ గ్రామ పెద్దలు. మీడియా సిబ్బంది, దాతలు ,తదితరులు పాల్గొన్నారు. బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ద్వారా అన్నదానం, సాయం అందించాలని అనుకునేవారు ట్రస్ట్ మేనేజర్ 8106550532, ఫౌండర్స్ 9959269975, 9949041595 సంప్రదించాలని కోరారు.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ఖానాపూర్ పోలీస్ శాఖ హెచ్చరిక**

**ఖానాపూర్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జీ లింబాద్రి**



**ఖానాపూర్ రూరల్ 21 జులై (జనం సాక్షి):**భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అని ఖానాపూర్ పోలీస్ శాఖ హెచ్చరించడం అయినదని ఖానాపూర్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జీ లింబాద్రి అన్నారు .రాబోయే 48 గంటల్లో భారీ వర్షాలు పడే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరించారు .కావున చెరువులు కుంటలు పొంగి పోర్లే ప్రమాదం ఉంది కావున ప్రజలు ఏదైనా టూర్లు ముందు అనుకొని ఉంటే అట్టి ప్రయాణాలు 48 గంటలు వాయిదా వేసుకోవాలని కోరా రు. అత్యవసరమైతే తప్ప ఇంట్లో నుండి బయటకు రావద్దని తెలి యజేశారు. రోడ్లపై నుండి వరద నీరు వెళ్లే ప్రమాదం ఉంది అలా అట్టి రోడ్లు దాటితే ప్రమాదం జరిగే అవకాశం ఉంది కావున ఎట్టి పరిస్థితుల్లోనూ అలాంటి రోడ్లను దాటరాదు అని ఆయన అన్నారు .లోతట్టు ప్రాంతాల ప్రజలు జాగ్రత్తగా అప్రమత్తంగా ఉండాలని ప్రజలు వర్షం వల్ల ఏదైనా సమస్య వస్తే వెంటనే 100 నెంబర్ కి కానీ 87126 59524 ఎస్సై ఖానాపూర్ కి కాల్ చేయాలని తెలిపారు .చెట్ల కింద పాడైన భవనాల కింద శిథిలా వ్యవస్థలో ఉన్న భవనాల్లో ఉండరాదు అని కరెంటు స్తంభాలని ముట్టుకోరాదని ఆయన ప్రజలకు తెలిపారు.

## నూతన ఎస్సైగా జి ఉపేందర్ బాధ్యతలు స్వీకరణ



**పెద్దవంగర 21(జనం సాక్షి )** పెద్ద వంగర మండల నూతన ఎస్సైగా జి ఉపేందర్ ఆదివారం పదవి బాధ్యతలు స్వీకరించారు.ఇక్కడ ఎస్ఐగా పనిచేసిన బి మహేష్, ఖమ్మం బదిలీపై కావడంతో వారి స్థానంలో మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న జి ఉపేందర్, బదిలీపై వచ్చారు.ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది ఎస్సై కి శుభాకాంక్షలు తెలిపారు. చట్టానికి వ్యతిరేకంగా పనిచేస్తే కఠిన చర్యలు.తప్పమన్నారు.ఎస్సై ఉపేందర్ అన్నారు.ఈ కార్య(క్రమంలో పోలీస్ సిబ్బంది సంతోష్,మహేష్, బాలాజీ, శ్రీనివాస్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించని కాంట్రాక్టర్

### ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ గుగ్గిళ్ళ సురేష్ మాదిగ



**మంగపేట జూలై 21(జనంసాక్షి)**ఆర్ బి రోడ్డు నిర్మాణంలో నాణ్యతను లోపించడంతో రోడ్డు పగుళ్లు వస్తున్న సంఘటన మండలంలోని కమలాపురం గ్రామపంచాయతీ పరిధిలోని రాంనగర్ నుండి ఏటూర్ నాగారం వరకు నిర్మిస్తున్న రోడ్డు పనులు గత నెల రోజులు క్రితం తారు పోసి రోడ్డు వేయగా చిన్నపాటి వర్షానికే రోడ్డు పగుళ్ళుతోటి గుంతల మాయం కావడం జరుగుతుంది అని పెద్ద వర్షాలకు వస్తే రోడ్డు పరిస్థితి ఏంటి అని ఆదివారం ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ గుగ్గిళ్ళ సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం లక్షలాది రూపాయలను ఖర్చుపెట్టి రోడ్డు నిర్మాణ పనులను అప్పగిస్తే సంబంధిత కాంట్రాక్టర్ నాణ్యత పాటించకుండా నిర్లక్ష్యంగా రోడ్డు వేయడం సరికాదన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తనిఖీ నిర్వహించి ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని సురేష్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్పి మండల అధ్యక్షుడు ఏంపెల్లి మల్లేష్ , వల్లె పొగు రాము, లంజపల్లి పెద్ద శ్రీను, రవి,నగేష్,కేశవులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ ఫైనాన్స్ కార్పొరేషన్డు 1000 కోట్లు నిధులు కేటాయించాలి



**నర్సంపేట ,(జూలై 21 ) జనం సాక్షి**తెలంగాణ ముదిరాజ్ మహాసభ , వరంగల్ జిల్లా అధ్యక్షులు పొన్నం మొగిలి ముదిరాజ్ ఎన్ఆర్ఐ, విభాగం రాష్ట్ర ఇంచార్జ్ శానబోయిన రాజ్ కుమార్, జిల్లా గౌరవ అధ్యక్షుడు జినుకల కొమ్మాలు ముదిరాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఎమ్మార్వో మెమోరాండం శనివారం సమర్పించారు వారు మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీ ఎన్నికల మైనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా అభయహస్తం లో భాగంగా ముదిరాజులకు ఇచ్చిన అన్ని హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూజి వో నెం 15 తేదీ 19-02-2009 లో ముదిరాజ్/ముత్తరాశి/తెనుగోళ్లు బీసీ-డి నుండి బీసీ-ఎ లోకి పునరుద్ధరణ చేసి తక్షణమే దానిని బీసీ ఎ లోకి మార్చడం జరగాలి. అన్నారు అదేవిధంగాప్రభుత్వం ముదిరాజులకు ఉచితంగా పంపిణీ చేసే చేప పిల్లలకు బదులు నగదు బదిలీ చేస్తే ముదిరాజులకు ఉపయోగకరంగా ఉంటుందని.ముదిరాజ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి 1000 కోట్లు నిధులు కేటాయించాలని...చెరువులు కుంటల పై ముదిరాజులకు సంపూర్ణ హక్కులు కేటాయించాలని కోరుతూ.ముదిరాజులకు రాజకీయంలో ప్రాతినిధ్యం పెనక్కడానికి త్వరలో జరగబోయే మంత్రివర్గ విస్తరణలో ముదిరాజులకు స్థానం కల్పించాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమం లో లిమత్స్యశాఖ చీఫ్ ప్రమోటర్ చొప్పరి సోమయ్య, జిల్లా యూత్ అధ్యక్షుడు పోల్ అమర్ చంద్, నర్సంపేట మండల అధ్యక్షులు నూనె నర్సయ్య, దుగ్గొండి అధ్యక్షుడు పల్లె రమేష్, చెన్నారావుపేట అధ్యక్షుడు విజయరామరాజు, పట్టణ నాయకులు నాయిని వేణుచంద్, మౌటం రవి, వేమ స్వామి, బొల్ల స్వామి, కొలువుల వెంకన్న, పొలబోయిన కట్టయ్య, దండు రవి, అల్లే రాజు, గడ్డం నర్సయ్య, పెండ్యాల భిక్షపతి, స్వామి, భీమగాని మల్లయ్య, ముత్యాల స్వామి, మండల రాజమౌళి,మత్స్యశాఖ సొసైటీ బాధ్యులు, వివిధ గ్రామాల పెద్దమనుషులులి పాల్గొనడం జరిగింది.

## తాగుడుకు బానిసై వ్యక్తి మృతి

**స్టేషన్ ఘన్పూర్ , జులై 21 , (జనం సాక్షి ) :**తాగుడుకు బానిసై అనారోగ్యం బారిన పడి రోడ్డు ప్రక్కనే మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో జరిగింది. ఆదివారం ఉదయం ఆర్డిఓ ఆఫీస్ కు ఎదు రుగా ఉన్న వాటర్ ట్యాంకు దగ్గర శనివారం మండల కేంద్రానికి చెందిన కొలిపాక సారయ్య (56) అనే వ్యక్తి త్రాగుడికి బానిసై అనారోగ్యానికి గురై వాటర్ ట్యాంక్ దగ్గర పడి చనిపోయినాడు. ఈ విషయంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టనైనదని ఎస్సై నాగరాజు తెలిపారు.

## సేఫ్టీ మోకులు పంపిణీపై హర్షం వ్యక్తం చేసిన "నలమాస రమేష్ గౌడ్"



**పాలకుర్తి జులై 21 (జనంసాక్షి)** తాటి, ఈత చెట్లు ఎక్కే గీతా కార్మికుల కోసం సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం సేఫ్టీ మోకులు పంపిణీ చేయడం హర్షనీయమని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ రాష్ట్ర కార్యదర్శి నలమాస రమేష్ గౌడ్ తెలిపారు, రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ లష్కర్ గుడా గ్రామంలో జరిగిన బహిరంగ సభలో తాటి, ఈత చెట్లు ఎక్కే గీతా కార్మికులకు ప్రమాదాలు జరగకుండా ఉండాలని భావించి కాటమయ్య రక్షణ కవచాలు 100 మందికి సీఎం రేవంత్ రెడ్డి అందించడం జరిగింది, గతంలో తెలంగాణ రాష్ట్రం వ్యాప్తంగా 500 మందికి పైగా గీతా కార్మికులు తాటి చెట్లపై నుండి పడి గాయపడడం చనిపోవడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు, పలు గౌడ సంఘాల విజ్ఞప్తి మేరకు స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం కాటమయ్య రక్షణ కవచం పై పరీక్షలు నిర్వహించి యాదాద్రిలో చెట్టు ఎక్కి ప్రయోగం చేయించడం జరిగిందన్నారు, అలాగే మన గౌడ బిడ్డ బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ కోరిన వెంటనే గత ప్రభుత్వంలో పెండింగ్ లో ఉన్న ఎక్స్గ్రేషియా 7 కోట్ల 90 లక్షల రూపాయలను వెంటనే మంజూరు చేస్తున్నట్లు లష్కర్ గుడా సభలో ప్రకటించారు, సేఫ్టీ మోకుల పంపిణీ చేయడంతో పాటు పెండింగ్ ఎక్స్గ్రేషియాను మంజూరు ప్రకటించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృషి చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, మంజూరులో భాగస్వామ్యులైన బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్ర వెంకటేశం గౌడ్ ఐఏఎస్, బీసీ తాడి కార్పొరేషన్ అధికారులకు గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ రాష్ట్ర కమిటీ తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నామని పేర్కొన్నారు, అలాగే తెలంగాణ రాష్ట్రంలోని గీతా కార్మికులందరికీ సేఫ్టీ మోకులు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేయాలని నలమాస రమేష్ గౌడ్ కోరారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి కమ్మగాని వెంకటేష్ గౌడ్, జిల్లా అధ్యక్షుడు గుండెబోయిన ఉప్పలయ్య గౌడ్, బిసు మహేష్ గౌడ్, గంగాపురం సందీప్ గౌడ్, పులి భాస్కర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు,

## గురుపూర్ణిమ సందర్భంగా, సాయిబాబా దేవాలయంలో

### అభిషేకాలు, పూజలు, మధ్యాహ్న హారతి, మహా అన్నదానం



**ఏటూరునాగారం,జులై 21(జనంసాక్షి).**మండల కేద్రం లోని,షిర్డీసాయి దేవాలయం లో, ఆదివారం గురుపూర్ణిమ సందర్భంగా, ఆలయ అర్చకులు ఎల్లాప్రగడ బాను ప్రకాష్ శర్మ, కమిటీ ఆధ్వర్యంలో భక్తుల సహకారంతో, ఉదయం నుండి సాయి నాధునికి, అభిషేకాలు, అర్చనలు, నిర్వహించారు. మధ్యాహ్న హారతి, అనంతరం దూప, దీప నైవేద్యాలు సమర్పించారు. వర్షాలను సైతం, లెక్క చేయ కుండా గ్రామస్తులు, భక్తులు, మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఆలయాన్ని మామిడి ఆకుల తోరణాలతో, పూలతో సుందరీ కరంగా అలంకరించారు. విచ్చేసిన భక్తులకు అర్చకులు బాను ప్రకాష్ శర్మ, తీర్థ ప్రసాదాలు అందజేశారు. అలాగే ఈరోజు ప్రత్యేకంగా, గురువులను స్మరించుకోవడం ఆనవాయితీ, రామాలయం అర్చకులు నాగేశ్వరరావు శర్మను ఈ సందర్భంగా సన్మానించి, కొని యాడారు.పలువురికి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అంతే కాకుండా స్థానిక వివేకా నంద పాఠశాలలో, చదువుకున్న విద్యార్థులు, కూడా వారి గురువు అయిన చైర్మన్ ప్రభాకర్ ను కూడా సన్మానించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు,మహిళలు, 1500 మందికి పైగా పాల్గొని విజయ వంతం చేసినారు. రాత్రి వేళ పురవీధుల్లో బాబా పల్లకి సేవా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ ప్రభాకర్, ఉపాధ్యక్షుడు కుమార స్వామి, ప్రధాన కార్యదర్శి బచ్చు సతీశ్, కోశాధికారి వెంకట్రావు,సహాయ కార్యదర్శి గంజి రమేష్, భజన మండలి కన్వీనర్ లు, మైనర్ బాబు, దయాకర్, లక్ష్మణ్, ఆలయ పర్యవేక్షకులు నర్సింహాచారి, సభ్యులు సతీశ్, తిరుపతి, ప్రశాంత్, భరత్, పెద్దలు బచ్చు సత్యనారాయణ, బాలయ్య, మాధవ్, స్వామి,మహిళా మండలి సభ్యులు, ఆయా పాఠశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల కారణంగా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

### అత్యవసరమైతే తప్ప ఇంట్లో నుండి బయటికి రావద్దు.. డీఎస్పి ములుగు ఎన్. రవీందర్



**ములుగు జులై 21(జనంసాక్షి).**వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తున్న కారణంగా ములుగు సబ్ డివిజన్ పరిధిలో కొన్ని గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయని తెలియజేయడం జరుగుతున్నది. 1.ములుగు పోలీస్ స్టేషన్ పరిధిలోగల రాళ్లవాగు బ్రిడ్జి తెగిపోయినందున ఘనపూర్ వెళ్లేవారు అబ్బాపూర్ లేదా వెంకటాపురం మీదుగా వెళ్ళవలసి ఉంటుంది.బొగ్గుల వాగు మీదుగా జగ్గన్నగూడెం వెళ్లేవారు సర్వాపూర్ నుండి హై లెవెల్ బ్రిడ్జి గుండా అంకన్నగూడెం ద్వారా జగ్గన్నగూడెం వెళ్లగలరు. 2. వెంకటాపూర్ పోలీస్టేషన్ పరిధిలో మోరాంచవాగు ఉధృతంగా ప్రవహిస్తున్నందున గుర్రంపేట రోడ్డు తెగిపోయింది.కావున వీరు వెలుతుర్లపల్లి నుండి అప్పయ్యపల్లి సీతారాంపురం కొండాపూర్ వెళ్లే గ్రామ ప్రజలు వెల్తుర్లపల్లి జంక్షన్ గుండా వయా ఘన్పూర్ వెళ్ళాలి బూర్గుపేట వెళ్లే వాళ్ళు పాలంపేట మీదుగా ఘనపూర్ వెళ్ళాలి. 4.లింగాపూర్ నుండి ఎన్హెచ్ 163 గుండా జవహర్ నగర్ వెళ్లే దారిలో వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తున్నందున వీరు లింగాపూర్ నుండి వెంకటాపురం లేదా జంగాలపల్లి గుండా ఎన్హెచ్ 163వ రహదారికి చేరుకోవాలి. 5.తాడ్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలో చింతల నుండి ఎల్బాక రోడ్డు వద్ద వరద ఉధృతంగా ప్రవహిస్తున్నందున వీరు నార్లాపూర్ నుండి మేడారంద్వారా ఎల్బాక వెళ్ళగలరు 6.కొత్తూరు లో లెవెల్ బ్రిడ్జి వద్ద వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తున్నందున వీరు వయా మేడారం గుండా రెడ్డిగూడెం వెళ్లగలరు.ములుగు సబ్ డివిజన్ పరిధిలోని ప్రజలందరికీ తెలియజేయునది ఏమనగా, ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాల కారణంగా సబ్ డివిజన్ పరిధిలోని వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అత్యవసరమైతే తప్ప ఇళ్లలో నుండి బయటకు రావద్దని, కరెంటు స్తంభాలకు దూరంగా ఉండాలని, మత్స్యకారులు ఎవరూ కూడా చాపలు వేటకు వెళ్లరాదని ములుగు డీఎస్పీ తెలియజేయడం జరుగుతుంది.